RNI No : TELTEL/2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

సంపుటి : 03 | సంచిక : 132 | రంగారెడ్డి | ఎడిటర్ : గంజి వెంకటేశ్ | గురువారం, మే 01 , 2025 | పేజీలు : 8 | వెల: 3 రూ

Volume: 03 | Issue :132 | Rangareddy | Editor: Ganji Venkatesh | Thursday, May 01, 2025 | Pages:8 | Price: 3/-




## తెలంగాణ ఇస్తే
# పదేళ్లు దోపిడీ చేశావ్

- మళ్లీ మమ్మెలనే విలన్ అంటావా
- ఏం చేస్తున్‌ఆమో..చేస్తలేమో సభకు వస్తే కదా తెలిసేది
- కెసిఆర్ విమర్శలను తిప్పికొట్టిన సిఎం రేవంత్

హైదరాబాద్,ఏప్రిల్30(పద్మక్రాంతి):







భారాస రజతోత్సవ సభకు తాము సంపూర్ణంగా సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. గతంలో బిఆర్ఎస్ ఇలా ఎప్పుడూ చేయ-ంలేదన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. పదో తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భారాస రజతోత్సవ వేడుకల్లో మాజీ సీఎం కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై చేసిన విమర్శలపై సీఎం దీటుగా స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ ప్రభుత్వ తప్పిదాలు పథకాలు నిలిపివేసినట్లు కేసీఆర్ చెబుతున్నారు. రైతుబంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా? అని మండిపడ్డారు. విప్లవకారుడు అంటే తుపాకీ పట్టుకోవాల్సిన అవసరం లేదని, విప్లవాత్మక మార్పు తెచ్చే ఎవరైనా విప్లవకారుడని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ పై బసవేశ్వరుడు ప్రభావం ఎక్కువని సీఎం అన్నారు.

మిగతా 3 లో

## కులగణనకు తెలంగాణ
# రోల్ మోడల్

- తమ డిమాండ్‌కు కేంద్రం తొలగ్గింది
- విపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఏప్రిల్30(పద్మక్రాంతి):



కులగణన చేపట్టాలన్న తమ డిమాండ్‌కు కేంద్రం తలొగ్గక తప్పలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కింపుతో పాటు- కుల గణన చేస్తామని బుధవారం సంచలన ప్రకటన చేసింది. అయితే, ఈ నిర్ణయంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. కాంగ్రెస్ ఒత్తిడి మేరకే కేంద్రం తలొగ్గిందని, కుల గణనకు అంగీకరించిందని ఆయన అన్నారు. వే-ంము కుల గణన నిర్వహిస్తామని పార్లమెంట్‌లో చెప్పాము. 50 శాతం రిజర్వేషన్ పరిమితిని కూడా రద్దు చేస్తామని అన్నాము. నరేంద్రమోడీ కేవలం 4 కులాలు ఉన్నాయని మాత్రమే చెప్పేవారు. ఏం జరిగిందో తెలియదు కానీ, 11 ఏళ్ల తర్వాత కులగణనను ప్రకటించారని అన్నారు. కులగణనపై ఎంత -టైమ్ పడుతుందో కావాలని, దీనిపై మరింత తెలుసుకోవాలని అనుకుంటున్నామని అన్నారు. ఇది మొదటి అడుగు మాత్రమే అని, తెలంగాణ కుల గణన కేంద్ర ప్రభుత్వానికి ఒక నమూనాలా, బ్లూ ప్రింట్‌గా మారవచ్చని ఆయన అన్నారు. కుల గణనకు ఈ ప్రభుత్వానికి మేము మద్దతు ఇస్తున్నామని, కుల గణనకు రెండు ఉదాహరణలు ఒకటి తెలంగాణ, రెండోది బీహార్ అని, ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉందని రాహుల్ చెప్పారు. కుల గణన ద్వారా రిజర్వేషన్లు మాత్రమే కాదని,

మిగతా 3 లో

## అప్పన్న సన్నిధిలో
# అపశృతి



- గోడకూలి ఏడుగురు భక్తుల మృతి
- నిజరూప దర్శనం కోసం వచ్చి మృత్యువాత
- భారీ వర్షంతో తడిసిన గోడ కూలడంతో ప్రమాదం
- సహాయ కచర్యలను పర్యవేక్షించిన మంత్రులు
- మృతదేహాలు కెజిహెచ్‌కు తరలింపు
- క్షతగాత్రులకు ఆస్పత్రుల్లో చికిత్స

విశాఖపట్నం,ఏప్రిల్30(పద్మక్రాంతి):

సింహాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. చందనోత్సవం వేళ అప్పన్న సన్నిధిలో అపశృతి చోటుచేసుకుంది. రూ. 300 టికెట్ కౌంటర్ దగ్గర గాలి, వానకు గోడ కూలిపోయింది.ఈ ఘటనలో ఏడుగురు భక్తులు మృతి చెందారు. మరో 10 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. శిథిలాల కింద మరికొందరు ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల్లో ముగ్గురు మహిళలు ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముంది. సంఘటన ప్రదేశానికి చేరుకున్న సహాయకసిబ్బంది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలానికి చేరుకున్న హోంమంత్రి అనిత, జిల్లా కలెక్టర్ పరిస్థితిని సమీక్షించారు. వెంటనే మృతదేహాలను కేజీహెచ్ ఆస్పత్రికి తరలిస్తున్నారు. సింహాచలం చందనోత్సవం వేళ భారీ వర్షం కురియడంతో గోడ కూలింది. ఈ ఘటనలో ఏడుగురు మృతి చెందారు. ప్రసాదం స్కీం కింద అక్కడ గోడ నిర్మించారు. అక్కడ అభివృద్ధి పనులు చేస్తున్నారు. అందులో భాగంగా గోడ కట్టారు. ఆ గోడ పక్కనుంచే రూ. 3 వందల టిక్కెట్ లైన్ ఉంది. బుధవారం తెల్లవారుజాము 2:30 గంటల సమయంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ క్రమంలో గోడ కూలింది. ఆ ప్రక్క నుంచి క్యూ లైన్ నుంచి వెళుతున్న భక్తులపై గోడ పడింది. ఈ ఘటనలో ఇప్పటి వరకు ఏడుగురు మృతి చెందినట్లు- సమాచారం. క్షతగాత్రుల తరలింపుకు 17 అంబులెన్సులు ఏర్పాటు చేశారు. సహాయక చర్యలు కొనసాగు తున్నాయి. వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు.

మిగతా 3 లో




RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# సంపాదకీయం

## కార్మికుల స్వేదానికి వెలకట్టని చట్టాలు !

మేడే అనగానే గుర్తుకు వచ్చేది కార్మిక వర్గమే. వారు లేనిదే పరిశ్రమలు లేవు..జీవనం లేదు.. అయినా ఏటా మేడేలు జరుపుకుంటున్నా వారిని ఆదరించే తీరులో మాత్రం చిత్తశుద్ధి కానరావడం లేదు. వారిని నేటికి బానిసలు గానే చూస్తున్న తీరు దారుణం. కార్మిక వర్గాన్ని అక్కున చేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయి. చట్టాలు పరిశ్రమల యాజమాన్యాలకు చుట్టాలుగా మారుతున్నాయి. కనీస వేతనాలు, అమలు కావడం లేదు. పనిదినాలు, పనిగంటలు అన్నవి లేకుండా పోతున్నాయి. దేశంలో కార్మికులను అణచివేసే రాక్షస యాజమాన్యాలకే ప్రభుత్వాలు అండగా ఉంటున్నాయి. వారికి ప్రభుత్వాలు వత్తాసు పలుకుతున్న కారణంగా, కార్మికసంక్షేమం అన్నది మేడిపండు చందంగా మారింది. కార్మికుల పోరాటాల్లో నుంచి మేడే పుట్టినా...నిత్యం వారికే అన్యాయం జరుగుతోంది. వారినే యాజమాన్యాలు చులకన చేస్తున్నాయి. ఏటా మేడేలు జరుపుకుంటున్నా స్వేదం చిందిస్తున్న కార్మికులను ఇంకా బానిసలుగా చూస్తున్న ఘటనలు కోకొల్లలు. ముఖ్యంగా కార్పోరేట్ రంగం విస్తరించిన తరవాత కార్మికుల జీవితాలకు, జీతాలకు విలువ లేకుండా పోయింది. ప్రధానంగా పనిదినాలు, పనిగంటలు అన్నవి మృగ్యం అయ్యాయి. నిబంధనల మేరకు అనే పద్దతి పోయింది. కంపెనీల నిబంధనల మేరకు పనిచేయాల్సి వస్తోంది.

కార్మికచట్టాలు అన్నీ చూడడానికి ఉన్నా, అమలు మాత్రం కావు. ఏవైనా ఫిర్యాదులు చేసినా పట్టించుకోరు. ఇకపోతే శ్వేదం చిందిస్తూ మిద్దెలు,మేడెలు కడుతున్నా..వారికి కనీసం గూడు ఉండడం లేదు. వారి పిల్లలకు చదువూసంధ్యా దక్కడం లేదు. వ్యవసాయం నుంచి అన్నిరంగాల్లో వారి చెమట లేకుండా ఏ పనీ జరగడం లేదు. సర్వసంపదలు సృష్టించే శ్రామికవర్గం అన్నది గుర్తింపు లేకుండా పోయింది. శ్రమజీవులు ప్రపంచ వ్యాప్తంగా తమ సత్తా ఏమిటో చాటారు.కార్మికులు తమ స్వేదాన్ని రక్తంగా చిందించి లాభాలు తెచ్చి పెడుతున్నా, నేటికీ కనీస వేతనాలు అమలు కావడం లేదు.ఎన్నో పోరాటాల ద్వారా కార్మిక హక్కులు సాధించుకున్నా.. నేటికీ అవి అమలు కావడం లేదు. 8 గంటల పని హక్కు కోసం ఆనాటి ప్రభుత్వాల మెడలు వంచి పని గంటల హక్కు సాధించారు. తమ హక్కుల సాధన కోసం వందలాది మంది ప్రాణాలు అర్పించారు. పని ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు ఉండడం లేదు. తమ డిమాండ్లపై నినదించిన వారిని తక్షణం ఉద్యోగాల నుంచి తొలగస్తున్నారు. ఉద్యోగాలు తొలగించినా... నోటీసులు ఇవ్వకున్నా కార్మిక సంక్షేమ శాఖ చూసీచూడనట్లుగా ఉంటోంది. ఇకపోతే మరీముఖ్యంగా ఆడవాళ్లు వేధింపులు ఎదుర్కోవాల్సి వస్తోంది. తమపై అధికారులు వారిని సెక్స్ బానిసలుగా చూస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన విషయం దీని ఇంకా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే కార్మికుల పిల్లలకు విద్యా,ఉద్యోగ సౌకర్యాల కల్పన లేదు. వారికి ఆరోగ్య సమస్యలపై పెద్దగా స్పందించడం లేదు. అలాగే అర్ధాంతరంగా కంపెనీలను, సంస్థలను మూసేసి కార్మికలు నోట్లో మట్టికొడుతున్నా కార్మిక చట్టాలు పనిచేయడం లేదు. నేటికీ ఇంకా ఫ్యూడల్ భావాల నుంచి యాజమాన్యాలు బయటపడడం లేదు. మారిన ప్రపంచ పటంలో మారుతున్న కాలంలో ఇంకా కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూనే ఉన్నారు. కార్మికులను అణచివేసేందుకు యాజమాన్యాలు కొత్తకొత్త పద్దతులను అనుసరిస్తున్నాయి. యాజమాన్యాలకు వత్తాసు పలికే బూర్జువా విధానాలను ప్రభుత్వాలు విడనాడాలి. అప్పుడే మేడేకు సార్ధకత చేకూరుతుంది. పారిశ్రామికీకరణ తరవాత కూడా మార్పులు రావడం లేదు. కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్న యాజామన్యాలకు అనుగుణంగా చట్టాలు తీసుకుని రావడం దారుణం. ఈ పరిస్థితులనుంచి బయటపడాలి. పక్కాగా శ్రామిక చట్టాలు అమలు చేసి వారికి అండగా నిలవాలి. కార్మిక హక్కులు, పోరాటాలు, త్యాగంతోనే సాధ్యం అయ్యాయి. కానీ

ప్రభుత్వాలు కార్పోరేట్ కంపెనీల మోచేతి నీళ్లు తాగుతూ..కార్మికులకు ద్రోహం చేస్తున్నాయి. ఇవాళ మనం చూస్తున్న ఈ ప్రపంచం, అభివృద్ది అంతా కూడా కార్మికుల శ్వేదం చిందిస్తేనే సాధ్యం అయ్యిందన్న విషయం మరచిపోతున్నాం. కార్మికవర్గం లేకుంటే తమకు పురోగతి లేదన్న భావనలో లేరు. పారిశ్రామిక విప్లవం ప్రారంభదినాల్లో కార్మికులను బానిసల వలే పని చేయించారు. కార్మికులు రోజుకు 16 నుంచి 20 గంటల వరకు పని చేసేవారు. అయితే చైతన్యం పెరగడంతో మెల్లగా 19వ శతాబ్దం ప్రారంభం నుంచి కార్మికులు తిరుగుబాట్లు ప్రారంభించారు. ఆనాడు కార్మికులకు ఎటువంటి భద్రత గాని, సౌకర్యాలు గాని వుండేవి కాదు. ఫ్యాక్టరీల్లో గాలి, వెలుతురు సౌకర్యాలు మృగ్యం. కార్మికులకు యంత్రాల నుండి రక్షణ లేదు. తరచుగా ప్రమాదాలకు గురై మరణించే వారు. కార్మికులు అమానుష శిక్షలకు గురవుతుండేవారు. కార్మికులు తమ పీడనకు వ్యతిరేకంగా యంత్రాలను ధ్వంసం చేసేవారు. ఈ విధ్వంసకాండ బ్రిటన్‌లో ప్రారంభమైంది. యంత్రాలను విచ్ఛిన్నం చేసేవారికి మరణశిక్ష విధిస్తూ బ్రిటన్‌లో చట్టం చేసారు. ఈ దుస్థితి నుంచి బయట పడడానికి పోరాటం సల్పడం ఒక్కటే మార్గమని కార్మికవర్గం అర్థం చేసుకుంది. కార్మిక వర్గం చైతన్యవంతంగా వున్న దేశాల్లో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం ప్రారంభ మైంది. 1806లో అమెరికాలోని ఫిలడెల్ఫియా కార్మికులు సమ్మె చేశారు. ఫిలడెల్ఫియా నగరంలో 'మెకానిక్స్ యూనియన్' పేరుతో కార్మిక సంఘాన్ని స్థాపించారు. ఇంగ్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో కార్మికులు సంఘాలను నిర్మించుకొని పోరాటాలు సాగించారు. ట్రేడ్ యూనియన్ల మహత్తర శక్తిని చూసి పాలకులు హడలెత్తిపోయారు. 1886 చికాగో కార్మికుల పోరాటం,884 అక్టోబర్‌లో అమెరికా, కెనడాల ఆర్గనైజ్డ్ ట్రేడ్ అండ్ లేబర్ యూనియన్ల నాలుగవ మహాసభ జరిగింది. 1886 మే నుండి 8 గంటల పని చట్టబద్దమైన పనిదినంగా వుంటుందని తీర్మానం చేసింది. మే 1వ తేదీన సమ్మె చేయాలని కార్మిక వర్గానికి పిలుపు నిచ్చింది. 'మనిషి జీవితంలో రోజులో 8 గంటల పని, 8 గంటల విశ్రాంతి, 8 గంటల దినచర్య' అనే శాస్త్రీయ పద్ధతి కోసం పోరాడాలని నిర్ణయించారు. ఈ పిలుపుకు అశేషమైన స్పందన వచ్చింది. వేలాది మంది కార్మికులు అనేక సంస్థలు '8 గంటల పని దినం' కోసం మే1వ తేదీన సమ్మెలో పాల్గొన్నారు. 1889లో ప్యారిస్‌లో జరిగిన సోషలిస్టు ఇంటర్నేషనల్ మొదటి కాంగ్రెస్ మేడేను అంతర్జాతీయ కార్మికదినంగా అమలు చేయాలని తీర్మానాన్ని రూపొందించింది. అప్పటి నుంచి మేడేను అధికారికంగా కార్మికలోకం జరుపుకుంటోంది. ఆతరవాత జరిగిన పరిణామాల నేపథ్యంలో కార్మికవర్గ కార్యక్రమాలు బాగా పెరిగాయి. ఈ అనుభవాను గుర్తించినా రానురాను ఈ ఆధునిక యుగంలో కార్పోరేట్ కంపెనీలన్నీ ప్రభుత్వాలతో కుమ్మక్కయి కార్మికులను అణచి వేస్తున్నారు. ఈ క్రమంలో మరో కార్మికోద్యమానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వాలు మేల్కొని అప్రమత్తంగా ఉండకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదు.

# సింగరేణి కార్మికుల శ్రమదోపిడీ

## ■ కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుకు డిమాండ్

కొత్తగూడెం,ఏప్రిల్30(పద్మక్రాంతి):

మేడే అనగానే తెలంగాణలో సింగరేణి, ఆర్టీసీ కార్మికులే గుర్తుకు వస్తారు. అనేక సంస్థలు ఉన్నా ఈ రెండు సంస్థల్లో కార్మికులకు ఇంకా న్యాయం జగాల్సి ఉంది. శ్రమదోపిడీకి గురవుతున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేసి ఆ వ్యవస్థనే రద్దు చేస్తామని ఇచ్చిన హామీ అమలు చేసి వారి సంక్షేమంపై దృష్టి పెట్టాలి. శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికులను ఆదుకుని వారికి ఉద్యోగ భరోసా కల్పించాలి. కేంద్ర ప్రభుత్వంతో సమానంగా ఉద్యోగులకు వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారు కనుక కోల్ ఇండియాలో జరిగిన ఒప్పందాలను సింగరేణిలో అమలు చేయాల్సి ఉంది. ప్రధానంగా సింగరేణి కార్మికుల వల్లనే ఇవాళ బొగ్గు ఉత్పత్తి జరిగి విద్యుత్ రంగానికి కీలక భూమికను నిర్వహిస్తున్నారు. వీరు లేకుంటే థర్మల్ పవర్ లేదన్నది గుర్తించాలి. వృత్తిగతంగా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఇందులో ఆరోగ్య సమస్య అతి ప్రధానమైనది. బొగ్గుబావుల్లో దిగి తమ ప్రాణాలను పణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారి పోరాటం మరువలేనిది. ప్రపంచ కార్మిక దినోత్సవం స్ఫూర్తితో కార్మికులు మరింతగా ఉత్పత్తి క్షేత్రంలో పనిచేసేలా ప్రభుత్వం ఆదుకోవాల్సి ఉంది. సింగరేణి యాజమాన్యం వేతన ఒప్పందాలను, కార్మిక చట్టాలను అమలు చేయకుండా కార్మిక హక్కులను కాలరాస్తుందన్న విమర్శలు ఉన్నాయి. అలాంటివి లేకుండా ఆదాయ వనరుగా ఉన్న కార్మికులను ఆదుకోవాల్సి ఉంది. కోల్ బెల్ట్‌లో గెలిచిన ఎంపీలు సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ముందు నిలబడాలి. సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాల్సి ఉంది. సింగరేణిలో కొత్త బావులు విస్తరస్తామని, ఉపాధి పెంచుతామని, కార్మిక హక్కుల కాపాడుతామని ఇచ్చిన హామీలు అమలు కావాల్సి ఉంది.అలాగే వారసత్వ ఉద్యోగాలు ఇంకా అందని ద్రాక్షగా మిగిలింది. సింగరేణిలో పనిచేసి బయటకు వచ్చిన కార్మికులు మళ్లీ ఏ పనీ చేయలేని స్తాయిలో నిసత్తువ కలిగి ఉంటారు. వారిని ఉత్పాదక శక్తిగా గుర్తించి ఆదుకోవడంలో ప్రభుత్వాలు ఉదారంగా వ్యవహరించి ఆదుకోవాలి. కొత్త బొగ్గుబావుల విస్తరణతోనే ఉద్యోగాలు సృష్టించబడతాయి. అప్పుడే సింగరేణి మనుగడ కొనసాగుతుంది. కార్మికుల సంక్షేమంపై సింగరేణి యాజమాన్యం దృష్టిసారించాలి. కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి పెరుగుతుందని గుర్తించాలి. ఇప్పటికైనా సింగరేణి కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఉంది. పాలకులు సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కార్మికులు కోరుకుంటున్నారు. కోల్ ఇండియా ఒప్పందాలను అమలు చేయాలని, కార్మిక వ్యతిరేక విధానాలను యాజమాన్యం విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



# ఊరొదిలి..ఉపాధికోసం పరుగు

## ■ పట్టణాల్లో భవన కార్మికులుగా జీవనం
## ■ హోటళ్లు, పెట్రోల్ బంకుల్లో వెట్టిచాకిరీ

విజయనగరం,ఏప్రిల్30(పద్మక్రాంతి):

విజయనగరం జిల్లా పేరు చెప్పగానే కార్మికులు, వలసలు గుర్తుకు వస్తాయి. జిల్లాలో ఏ గ్రామానికి వెళ్లినా వలస బాధితుల దయనీయ గాధలు వినిపిస్తారు. ఊరిలో పనిలేక ఉపాధి దొరక్క వలస పోతున్నారని, అక్కడ ఆరేడు మాసాలు మట్టి పనులు చేసి, కొద్దిగా డబ్బులు కూడబెట్టుకొని ఊరికి తిరిగి రావడం గ్రామంలో ఆనవాయితీ. ఉపాధిహామీ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఏడాదికి కూడా కనీస వేతనం అమలు కావడం లేదు. ఈ నేపథ్యంలోనే జిల్లాలో రోజురోజుకీ వలసలు పెరుగుతున్నాయి. ఎక్కువమంది గ్రామంలో పనిదొరక్క వలస పోతున్నారని అనేక కుటుంబాల వారు చెబుతున్నారు. జిల్లాలో వలసల నివారణకు తగిన చర్యలు తీసుకోక పోవడంతో ఉపాధి కోసం అనేక కుటుంబాలు ఊరొదిలి వెళ్లారు. ఇల్లు గడవక అనేక కుటుంబాలు పొట్టచేత పట్టుకుని పట్టణాలకు వలస పోయాయి. వృద్దాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా చూసుకోవాల్సిన పిల్లలను ఇళ్లకు కాపలా పెట్టి, ఉపాధి కోసం ఊరి వదిలిపోతున్న కుటుంబాలు కనిపిస్తాయి. ఉపాధిహామీ పథకం అమల్లో ఉన్నా తగిన ఆదరణ లేక జిల్లాకు వలసల బెడద పట్టుకుంది. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు వంటి పట్టణాల్లో పనుల కోసం వెళ్లి, అక్కడ భవన నిర్మాణ కార్మికులుగానో, ఇటుకల తయారీ బట్టీల్లోనో, ఇతర పనుల్లో కూలీలుగా పనిచేస్తున్నవారు అధికం. ఇలా జిల్లాలో ఏ మూలకు వెళ్లినా వలస బాధితులు తారసపడుతూనే ఉంటారు. వర్షపాతం బాగానే ఉన్నా, సాగునీటి ప్రాజెక్టులు లేక జిల్లాలో వ్యవసాయ పనులు రోజురోజుకు కనుమరుగవుతున్నాయి. మరోవైపు వ్యవసాయంలో యాంత్రీకరణ పెరగడం, పంట భూములన్నీ రియల్ఎస్టేట్‌గా మారిపోవడంతో వ్యవసాయాధారిత జిల్లాగా పేరొందిన విజయనగరం ప్రస్తుతం వలసల జిల్లాగా మారి పోయింది. దీనికి తోడు జిల్లాలో జ్యూట్, ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమలు మూతబడి వేలాది కార్మిక కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఈ నేపథ్యం లోనే జిల్లాలో



గజపతినగరం, మెంటాడ, దత్తిరాజేరు, బాడంగి, తెర్లాం మండలాల్లో అత్యధిక కుటుంబాలు ఏటా వలస పోతున్నాయి. ఏడాదిలో ఆరేడు నెలలు పనులు చేసి, నాలుగు రూపాయలు పోగేసుకుని సొంత ఊళ్లకు రావడం పరిపాటిగా మారింది. కొంతమంది అక్కడే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఒక్క మైదాన ప్రాంతాలే కాదు. ఇటీవల ఉపాధి లేక ఏజెన్సీలోనూ వలసలు పెరిగాయి. డిగ్రీలు, పీజీలు చేసిన గిరిజన యువతకు ఉద్యోగావకాశాలు లేకపోవడంతో పట్టణాలకు వలసపోయి హోటళ్లలో వెయిటర్లు గానూ, క్లీనింగ్ బారులగానూ పనులు చేసేవారు. కొన్నిసార్లు అక్కడ జరిగిన ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయి కన్నవారికి అనాధలుగా మార్చేస్తున్న ఘటనలు ఉన్నాయి. ఈ పరిస్థితులు మారాల్సి ఉంది. స్వగ్రామంలోనే ఉపాధి దక్కేలా చూడాలని కోరకుంటున్నారు.

# ఎండల్లో ఉపాధి కార్మికులు అవస్థ

## ■ కూలీలకు కనీస సౌకర్యాలు సున్నా
## ■ కూలీ గిట్టకున్నా తప్పని పని

విజయవాడ,ఏప్రిల్30(పద్మక్రాంతి):

ఆంధ్రప్రదేశ్‌లోనూ ఎండలు ఠారెత్తిస్తున్నాయి. వడగాలులు ఉధృతంగా వీస్తున్నాయి. వేసవి తీవ్రత, వడగాల్పులతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. ఇళ్లకే పరిమితమైన ప్రజలు ఇప్పుడు ఎండలతో ఇంటినుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో ఉపాధి హామీ కార్మికులు ఎండలోనే పనులు చేస్తూ శ్రమను స్వేదంగా చిందిస్తున్నారు. వ్యవసాయ కార్మికుల వలసలను నివారించేందుకు వీలుగా ఈ ఏడాది వారికి కనీస పనిదినాలను కల్పించాలన్న లక్ష్యంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నా ప్రత్యేక వసతులేమీ కల్పించడం లేదు. కూలీల రక్షణ చర్యలు తగిన రీతిలో లేవు. ప్రధానంగా మెడికల్ కిట్లు అందుబాటులో లేవు. ఎవరైనా ప్రమాదానికి గురైనా, వేసవి తీవ్రతకు పడిపోయినా ప్రథమ చికిత్స చేసేందుకు తగిన జాగ్రత్తల్లేవు. పంట కాల్వల పనులు ఎక్కువగా చేయిస్తున్నారు. మళ్లీ ఎండలో వెళ్లి ఎండలో పనులకు రావడం కష్టంగా ఉందని కూడా కూలీలు వాపోతున్నారు. అధికారులు ఇచ్చే కొలతల ప్రకారం పనులు చేయడం కష్టంగా ఉంది. పలుగులతో కాల్వలను తవ్వేందుకు ప్రయత్నించగా చాలా మంది మహిళా కూలీలు చేతులు బొబ్బలు ఎక్కుతున్నాయి. ఎండ తీవ్రతకు పలుగులు కూడా కాలిపోతున్నాయని మధ్యాహ్నం మూడు గంటల సమయంలో వీటిని పట్టుకుని తవ్వకాలు నిర్వహించలేకపోతున్నామని మహిళా కూలీలు వాపోతున్నారు. మజ్జిగ, మంచినీళ్ల పంపిణీ అంతంత మాత్రంగానే ఉంది. తాగునీటిని కార్మికులు వారి ఇళ్ల నుంచే తీసుకువెళ్తున్నారు. వేతనాలు ప్రతి రెండు వారాలకు ఒకసారి చెల్లించాల్సి ఉండగా ఆరేడు వారాలకు కూడా కొన్ని ప్రాంతాల్లో వేతనాలు రావడం లేదని కార్మికులు చెబుతున్నారు. పనులు జరిగే ప్రదేశాల్లో విశ్రాంతి కోసం టెంట్లు వేయాలన్న నిబంధనలు ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. వడదెబ్బ తగిలి ఉపాధి కూలి మృతి చెందినా కనీస సౌకర్యాల కల్పనలో జిల్లా యంత్రాంగం పట్టించు కోవడం లేదు. ఉపాధి కూలీల రక్షణ విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# వ్యసనం అనర్ధ హేతువు

## (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,ఏప్రిల్30(పద్మక్రాంతి):



సోమరిని ఎవ్వరూ ఏమీ చేయలేరు. కష్టపడే తత్వం లేని వారిని దేవుడు కూడా ఆదుకోలేడు. ఎవరో వస్తారని ఏదో చేస్తాని భ్రమలో మునిగిపోతూ కర్తవ్యాన్ని మరచే మనిషిని దేవుడు కూడా బాగుపరచలేడు. మనిషికి భాగ్యదాయక క్షణాలు ఎప్పుడో కానీ రావు. అలా వచ్చినవాటిని చక్కగా ఉపయోగించుకొనేవాడికి జీవితం ఆనంద బృందావనం అవుతుంది. సత్యం కఠినంగానే ఉంటుంది. మనిషి సత్యవచస్సులోని ఆంతర్యాన్ని తెలుసుకొని ఆచరిస్తే, ఆ కఠినవచస్సు అమృతమయం అవుతుంది. అనేక వ్యసనాలకు మనిషి బానిస అవుతాడు. అలాంటివాడికి వ్యసనాలను మానుకొమ్మని చెప్పే మాటలు రుచించవు. నిప్పుల్లోకి దూకే మిడతకు ఆ నిప్పు కాల్చివేస్తుందనే సత్యం తెలియదు. అలాగే వ్యసనాలకు లోనైన మనిషికి వాటి పర్యవసానం ఎలా ఉంటుందో తెలియదు. వ్యసనపరుడికి తాత్కాలికంగా లభించే ఆనందం, సుఖమే నచ్చుతాయి. అందుకే వ్యసనపరులు వ్యసనపరులతోనే సహవాసం చేస్తారు. మంచివాళ్లు చెప్పే మాటలు వారి చెవులకు శూలాల్లా గుచ్చుకొంటాయి. గాడిదకు గంధం వాసన తెలియనట్లు, పందికి పరమాన్నపు రుచి తెలియనట్లే- వ్యసనపరుడికి హితవచన మహిమ తెలియదు. మనిషి బాగుపడాలంటే పెద్దలపట్ల భయమైనా ఉండాలి, లేదా మంచి విషయాలపై భక్తి అయినా ఉండాలి. భయం కాని, భక్తి కాని లేని మనిషి తెగిన గాలిపటంలా ఎక్కడ పతనమవుతాడో ఎవరికీ తెలియదు. చేతులు కాలాక ఆకులు పట్టుకొన్న చందంగా, మనిషి అధోగతిపాలైన తరవాత జ్ఞానోదయమైనా చేయగలిగిందేమీ ఉండదు.

# మోహన్ బాబుకు సుప్రీం షాక్

## ఉల్లంఘన కేసులో స్టేకు నిరాకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్30(పద్మక్రాంతి:



సినీనటుడు మంచు మోహన్‌బాబుకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది.. 2019 ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన కేసులో స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. అయితే, ఈ కేసు విచారణకు హాజరుకాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్‌లో దాఖలు చేశారు మోహన్‌బాబు.. మే 2న విచారణాధికారి ముందు ఖచ్చితంగా హాజరు కావాలని జస్టిస్ బేలా త్రివేది ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.. ఇక, ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.. ధర్నా జరిగినప్పుడు వ్యక్తిగతంగా అక్కడ ఉన్నారు కదా..? అని మోహన్‌బాబు తరపు న్యాయవాదిని జస్టిస్ బేలా త్రివేది ప్రశ్నించారు.. అయితే, తాను కాలేజీ నడుపుతున్న 75 సంవత్సరాల వ్యక్తి అని.. ప్రైవేట్ వ్యక్తులపై ఎన్నికల ప్రవర్తనా నియామవాళి వర్తించదని మోహన్ బాబు వాదించారు.. ఫీజు రీయింబర్స్ మెంట్ కోసం తాము చేసిన ధర్నా ఎంసీసీ పరిధిలోకి రాదని.. చార్జ్‌షీట్‌లోనూ ఎంసీసీ ఉల్లంఘన కేసు తమపై మోపారని సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు మోహన్ బాబు తరపు న్యాయవాది.. అయితే, ఈ కేసులో తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది సుప్రీంకోర్టు..

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక

# కులగణనపై తెలంగాణ మాట చెల్లింది

- కేంద్ర నిర్ణయంతో రాహుల్ విజన్ సాకారం
- కేంద్రానికి సిఎం రేవంత్ కృతజ్ఞతలు

హైదరాబాద్,ఏప్రిల్30(పద్మక్రాంతి):



కుల గణన చేపట్టాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర క్యాబినెట్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కేంద్రం నిర్ణయంతో రాహుల్ గాంధీ విజన్ సాకారం కాబోతోందని పేర్కొన్నారు. రాహుల్ విపక్షంలో ఉండి కూడా కేంద్ర విధానాన్ని ప్రభావితం చేశారు. దేశంలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే. రాహుల్ విజన్‌తో రాష్ట్రంలో కులగనణ చేపట్టాం. కులగణన కోసం కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాడింది. రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ ఆందోళన చేశారు. తెలంగాణ చేసింది.. దేశం అనుసరిస్తోందని మరోసారి రుజువైందని అన్నారు.కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం పై తాజాగా స్పందించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా కులగలను చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారని, భారత్ జోడో యాత్రలో చెప్పిన మాట ప్రకారం కులగణన చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అసెంబ్లీ తీర్మానం చేశామని, ప్రతిపక్షంలో ఉన్న రాహుల్ గాంధీ విజన్ అమలులోకి వచ్చిందని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ నిర్ణయాన్ని దేశం అమలు చేస్తున్నందుకు గర్వంగా ఉందని, కులగణన చేయాలని కేంద్ర నిర్ణయించడానికి స్వాగతిస్తున్నామని ఆయన అన్నారు. ఈ విషయమై సీఎం ప్రధాని మోడీకి, కేంద్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జాతీయ జనగణన లో కుల గణన చేర్చడం తెలంగాణ ప్రభుత్వ విజయం అని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కుల గణన రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరిగి చట్టం చేసి 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసి పంపింది. కేంద్ర ప్రభుత్వం బీసీ లకు తెలంగాణ లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేశామని పొన్నం తెలిపారు. కులగణన చేసి తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారిందని, ఇప్పుడే కేంద్ర ప్రభుత్వ జన గణన ద్వారా జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని ప్రకటించింది. ఇది తెలంగాణ ప్రభుత్వ, ప్రజల విజయమని ఆయన అన్నారు. 1931లో బ్రిటిష్ కాలంలో జాతీయ స్థాయిలో కుల గణన జరిగిందని.., ఇది రాష్ట్ర ప్రభుత్వ విజయం సహకరించిన ముఖ్యమంత్రికి ,ఉప ముఖ్యమంత్రికి సహచర మంత్రులకు, పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయం ఆలస్యమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలని, రాబోయే జనగణనలో కుల గణన చేస్తామని చెప్పడం బలహీన వర్గాల మంత్రిగా మీకు అభినందనలు కృతజ్ఞతలు అంటూ వ్యాఖ్యానించారు.

# తెలంగాణ ఇస్తే పదేళ్లు దోపిడీ చేశావ్

మొదటి పేజీ తరువాయి

చేసుకున్నామని అలాగే, ప్రజల అభివృద్ధి జీవన ప్రమాణాలు పెంచేలా రాజ్యాంగం ఏర్పాటు చేసుకున్నట్లు- ఆయన తెలిపారు. శాసన సభలో సభ నాయకుడిగా నేను, మంత్రులం అంతా పాల్గొన్నామని తెలిపారు. అయితే, నిన్నగాక మొన్న ఒకాయన వరంగల్ లో సభ పెట్టిండని, అయితే మాకేం అభ్యంతరం లేదన్నారు. ఇక సభకు ఎన్ని వందల బస్సులు అడిగితే అన్ని ఇవ్వండి అని మంత్రి పొన్నంకి చెప్పానని, అధికార పక్షమే కాదు.. ప్రతిపక్ష పార్టీ కూడా ఉండాలని అందుకు సహకరించామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అయితే, సభలో ప్రజల సమస్యలు ఏదైనా ప్రస్తావించారా..? మా లోపాలు చెప్పినవా..? మంచిని అభినందించావా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి జీత భత్యాలు తీసుకుంటు-న్నారు.. ఏ చట్టంలో ఉన్నది, జీతాలు తీసుకుని పని చేయడం అని అంటూనే.. అన్ని వసతులు అనుభవిస్తూ, ప్రతిపక్ష పాత్ర పోషించకపోతే ఎలా అంటూ మండి పడ్డారు. అసెంబ్లీకి తాను రాను.. పిల్లల్ని పంపిస్తా అంటాడని సీఎం పేర్కొన్నారు. అయితే, మీరెందుకు మరి ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం..? మీకు ఎక్కడిది మమ్మల్ని అడిగే హక్కు.. ప్రతిపక్ష హోదా నీకు ఎందుకు? ఫార్మ్ హౌస్ లో పడుకుని ఏం సందేశం ఇస్తున్నారు? అధికారంలో ఉంటే చెలాయిస్తాం.. లేదంటే అసెంబ్లీకే రాను అంటే ఎట్లా? మేము ఇచ్చినవి అగినయి అంటున్నావు.. ఏమి అగినయని సీఎం ప్రశ్నించారు .మీరు సభకు రారు... కాబట్టి మేం ఏం చేస్తున్నామో ఎట్లా తెలుస్తుంది? మీరు ఏ మత్తులో జోగుతున్నారో తెలియదు.. విద్వేష పూరిత ప్రసంగం చేసి.. ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నారాని సీఎం రేవంత్ ఆగ్రహించారు. పదేళ్లు మేమే అధికారంలో ఉంటాము.. అదే పదేళ్లు ఫార్మ్ హౌస్ లోనే ఉంటావు.. తర్వాత నీ చరిత్ర ఫార్మ్ హౌస్ లోనే పరిసమాప్తం అంటూ ఎద్దేవా చేసారు. మీ కుటుంబం పదేళ్లు దోచుకోలేదా..? దేని మీద చర్చ చేద్దామో చెప్పు, సభ పెడదాం రా.. ప్రతిపక్ష నాయకుడిగా నిర్ణయాల్లో తప్పులు ఉంటే చెప్పండి సరిదిద్దుకుంటామని సీఎం మాట్లాడారు. అలాగే విషం చిమ్మే మాటలు వద్దు, ఆయన మాటల్లో, కండ్లల్లో విషం.. విచక్షణ ఉండాలి కదా... ఏం మాట్లాడుతున్నామో అని అన్నారు. వే-ంము తెలంగాణ ఇస్తే.. పదేళ్లు దోచుకుని మమల్ని విలన్ అంటున్నావని ఫైర్ అయ్యారు. ప్రజలు అనాలి.. మీరు తెలంగాణ ఇస్తే... ఆయన ఆగం చేశారని మమ్మల్ని అనాలి, నువ్వు కాదని సీఎం అన్నారు.



# ఆర్టీసీలో సమ్మె సరికాదు..

## ఇప్పుడా పరిస్థితి లేదు

- సమస్యలపై కలిసి చర్చించుకుందాం
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,ఏప్రిల్30(పద్మక్రాంతి):

ఆర్టీసీ సమ్మె నోటిసుపై స్పందించిన రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్టీసీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సమ్మె నిర్ణయంపై పునరాలోచించాలని అన్నారు. మే 7నుంచి తెలంగాణ ఆర్టీసీ సమ్మెకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. నష్టాల్లో ఉన్న ఆర్టీసీని లాభాల్లోకి తీసుకొచ్చామని.. ప్రస్తుతం సమ్మె చేయాల్సిన పరిస్థితిలో ఆర్టీసీ లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని.. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయా-ణికుల సౌకర్యం, ఆర్టీసీ పరిరక్షణ అంశాలపై కట్టుబడి ఉన్నామని అన్నారు. గత పదేళ్ళలో ఆర్టీసీలో పెండింగ్ పీఎఫ్ బకాయిలను తగ్గించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. సమ్మెపై ఇప్పటివరకు శాఖ మంత్రిగా తనను ఎవరూ కలవలేదని.. డైరెక్ట్ గా లేబర్ కమిషన్ ను కలిసి నోటీ-స్ అందజేశారని అన్నారు. ఉద్యమకారుడిగా తనకు ఆర్టీసీతో ప్రత్యేక అనుబంధం ఉందని.. ఆర్టీసీ కార్మికులతో సమాలోచనలు చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు పొన్నం ప్రభాకర్. సమ్మెకు పోవడం వల్ల ఇబ్బందులు వస్తాయని...ఆర్టీసీ రెండు ప్రధాన అంశాలు ముఖ్యమంత్రి నోటీసులో ఉన్నాయని.. వాటిని కూర్చొని మాట్లాడుకుంటామని అన్నారు.

# డిగ్రీలు వస్తున్నా...స్కిల్స్ ఉండడం లేదు

- అందుకే స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం
- న్యాక్ కార్యక్రమలో మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్30(పద్మక్రాంతి):



ప్రస్తుత పోటీ ప్రపంచంలో కష్టపడి చదివి డిగ్రీ తీసుకొని బయటకు వచ్చిన యువతకు స్కిల్స్ ఉ ఒడటం లేదని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన చెందారు. యువతలో స్కిల్స్ పెంచేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని అందు కోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని అన్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ న్యాక్ లోబుదవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు కోమటి రెడ్డి ముఖ్య అథిదిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీ÷-న్ ను, సోలార్ రూఫ్ టాప్, స్పేస్ అకాడమీ డబ్బింగ్ స్టూడియో ను, సి ఎస్ ఆర్ కింద ఐసీఐసీఐ బ్యాంక్ ఏర్పాటు చేసిన 100 కె వి సోలార్ ప్లాంట్ ను మంత్రి ప్రారంభించారు. సినిమా కోర్సులు నేర్చుకున్న 22 మంది బ్యాచ్ కు ఆయన సర్టిఫికెట్ లు అందచేశారు. ఈ సందర్భంగా కోమటి రెడ్డి మాట్లాడుతూ దేశంలో నిరుద్యోగుమే పెద్ద సమస్యగా మారిందని, ఉ ద్యోగాలు లేక యువత మాదక ద్రవ్యాలకు బానిస అవుతుందని అన్నారు. నిరుద్యోగ సమస్యను ఎదుర్కొనేందుకు యువతకు వివిధ రంగాలలో స్కిల్ యూనివర్సిటీ- శిక్షణ ఇస్తుందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కి సీఎం ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మహిళలకు ఇళ్ళ నిర్మాణంలో మెస్త్రి ట్రైనింగ్ ఇచ్చి ఇందిరమ్మ ఇళ్ళ స్కీమ్ కింద చేపట్టే నిర్మాణాలు వారితోని చేయిస్తున్నామని కోమటిరెడ్డి అన్నారు. సినిమా టెక్నీషియన్ కు న్యాక్ లో శిక్షణ ఇస్తామని ఈ విషయంలో త్వరలో దిల్ రాజు , సినిమా వాళ్ళ తో సమావేశం ఏర్పాటు చేస్తున్నారన్నారు. నల్గొండ లో స్కిల్ -ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు-చేశామని ప్రతి ఏటా 10 వేల మందికి -ట్రైనింగ్ ఇస్తూ 100 శాతం జాబ్ ప్లేస్ మెంట్ కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు. న్యాక్ ఎండి ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరిచందన మాట్లాడుతూ స్కిల్ -ట్రైనింగ్ అనేది డిగ్రీ కాదని ఇది ఒక కోర్స్ అనే విషయం గమనించాలని నిత్యం స్కిల్స్ నేర్చుకుంటూ ఉండాలని అన్నారు. గత ఏడాది లో వివిధ కోర్స్ లో 25 వేల మందికి ట్రైనింగ్ ఇచ్చామని ఈ సంఖ్య ను రానున్న రోజుల్లో పెంచు తమని హరిచందన అన్నారు. ఇందులో 99 శాతం మందికి పెద్ద కంపెనీలు ఉద్యోగాలు ఇచ్చాయని తెలిపారు. రాష్ట్రంలో 10 ఉమ్మడి జిల్లా లో న్యాక్ రీజనల్ కేంద్రాలు కూడా ఏర్పాటు- చేశామన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల కు చెందిన వాళ్ళు న్యాక్ లో శిక్షణ తీసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాక్ అధికారులు పాల్గొన్నారు.

# అప్పన్న సన్నిధిలో అపశృతి

మొదటి పేజీ తరువాయి

స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు.

ఈ క్రమంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో ఏడుగురు మృతి చెందారు. నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మృతదేహాలను విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మృతుల్లో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో సాఫ్ట్‌వేర్ దంపతులు పిల్లా ఉ మామహేశ్వరరావు, శైలజ, ఆమె తల్లి పైలా వెంకటరత్నం, మేనత్త గుజ్జరి మహాలక్ష్మి ఉన్నట్లు నిర్ధరించారు. వీరంతా విశాఖపట్నం నగరానికి చెందిన వారు. మృతుల వివరాలు..ఇలావున్నాయి. పత్తి దుర్గాస్వామి నాయుడు (32), మాచవరం, తూర్పుగోదావరి జిల్లా, ఎడ్ల వెంకటరావు (48) అడవివరం, విశాఖపట్నం, కుమ్మపట్ల మణికంఠ (28), మాచవరం, తూర్పు గోదావరి జిల్లా, గుజ్జరి మహాలక్ష్మి (65), హెచ్‌బీ కాలనీ, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పైలా వెంకటరత్నం (45), ఉమానగర్, వెంకోజీ పాలెం, విశాఖపట్నం, పిల్లా ఉమామహేశ్ (30), చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం, పిల్లా శైలజ (26) చంద్రంపాలెం, మధురవాడ, విశాఖపట్నం.

## సింహాచలం ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

- మృతులు కుటుంబాలకు సానుభూతి
- 2లక్షల పరిహారం ప్రకటించిన ప్రధాని మోడీ
- ఘటన విచారకరమన్న కిషన్‌రెడ్డి, సిఎం రేవంత్



న్యూఢిల్లీ,ఏప్రిల్30(పద్మక్రాంతి):

సింహాచలం అప్పన్న చందనోత్సవం సందర్భంగా గోడ కూలిన ఘటనపై రాష్ట్రపతి ద్రౌది ముర్ము,ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనుకోని ఘటనలో ఏడుగురు మృత్యువాత పడడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలుపుతూ వారికుంబాలకు సానుభూతి ప్రకటించారు.. ప్రాణనష్టం జరగడం చాలా బాధాకరమని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రధాని మోడీ రూ. 2 లక్షల పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50,000 అందజేస్తామని ప్రధాని మోదీ వెల్లడించారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలి.. పలువురు మృతిచెందిన ఘటనపై పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. పలువురు మృతి చెందడం తనను తీవ్ర దిగ్భ్రాంతికిగురిచేసిందని, మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం తెలియజేసినట్లు సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా ఆయన పేర్కొన్నారు. సింహాచలం ఆలయ ప్రాంగణంలో గోడ కూలిన ఘటనలో పలువురు మృతి చెందిన ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. పవిత్రమైన అక్షయతృతీయ సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు రావడం, ఈ సందర్భంలో గోడ కూలి ప్రాణనష్టం జరగడం విచారకరమని అన్నారు. మృతుల కుటు-ంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నానని కిషన్ రెడ్డి అన్నారు. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇదో దురదృష్టకర ఘటన అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢసానుభూతి తెలియచేశారు.

# కులగణనకు తెలంగాణ రోల్ మోడల్

మొదటి పేజీ తరువాయి

కొత్త అభివృద్ధి నమూనాను తీసుకురావడమే తమ దృక్పథమని అన్నారు. దేశంలో ఓబీసీలు, దళితులు, ఆదివాసీలు వారి భాగస్వామ్యం ఎంత అనేది కుల గణన ద్వారా కనుగొనబడుతుందని చెప్పారు. ఆర్టికల్ 15(5) ప్రకారం, ప్రైవేట్ విద్యా సంస్థల్లో రిజర్వేషన్లు ఇప్పటికే చట్టంగా ఉందని, ఎన్డీయే బీజేపీ ప్రభుత్వం దీనిని అమలు చేయాలని రాహుల్ గాంధీ కోరారు. ఉగ్రవాదంపై కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలని రాహుల్ గాంధీ కేంద్రాన్ని కోరారు. పెహల్గామ్ దాడికి పాల్పడినవారు సరైన మూల్యం చెల్లించుకోవాలని, ఉగ్రవాదంపై పోరుకు తమ మద్దతు ఉ ంటు-ందని చెప్పారు. ప్రధాన మంత్రి ఊగిసలాడకూడదని, అరకొర చర్యలు తీసుకోరాదని, పెహల్గామ్ ఉగ్రదాడిలో మరణించిన వారిని అమరవీరులుగా గుర్తించాలని కోరారు. ఈ విషయాన్ని బాధిత కుటు-ంబీకులు తన ద్వారా తెలియజేయాలని విజ్ఞప్తి చేసినట్లు- వెల్లడించారు.

# తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

- 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత
- 94.26 శాతంతో బాలికల పైచేయి
- మహబూబాబాద్ ఫస్ట్..వికారాబాద్ లాస్ట్
- ఫలితాలు విడుదల చేసిని సిఎం రేవంత్




హైదరాబాద్,ఏప్రిల్30(పద్మక్రాంతి:

తెలంగాణలో పదో తరగతి ఫలితాలు విడుదలయ్యాయి. టెన్త్ ఫలితాలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి బుధవారం రవీంద్రభారతిలో విడుదల చేశారు. 92.78 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. గతేడాది కంటే 1.47 శాతం అధికంగా విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు జరిగిన పది పరీక్షలకు దాదాపు 5 లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలిసి సీఎం విడుదల చేశారు. ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది కంటే ఈసారి 1.47 శాతం అధికంగా ఉత్తీర్ణత నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఈ ఫలితాల్లోనూ బాలికలే పైచేయి సాధించారు. 94.26 శాతం మంది బాలికలు ఉత్తీర్ణత కాగా.. 91.32 శాతం మంది బాలురు పాసయ్యారు. అత్యధికంగా గురుకుల పాఠశాలల్లో 98.7 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా.. ప్రైవేటు- పాఠశాలల్లో 94.21 శాతం విద్యార్థులు పాసయ్యారు. ఈసారి సబ్జెక్టుల వారీగా మా-ర్కులు, గ్రేడ్లను ఎస్ఎస్‌సీ బోర్డు ఇచ్చింది.పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు జరుగుతాయని ఎస్ఎస్‌సీ బోర్డు ప్రకటించింది. ఫీజు చెల్లింపునకు తుది గడువు మే 16గా నిర్ణయించారు. రీకౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు మే 15వరకు అవకాశం కల్పించారు. ఇందుకోసం సబ్జెక్టుకు రూ.500 చొప్పున చెల్లించి రీకౌంటింగ్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. సబ్జెక్టుకు రూ.వెయ్యి చొప్పున చెల్లించి రీవెరిఫికేషన్‌కు దరఖాస్తుకు అవకాశం కల్పించారు. ఈ ఏడాది రెండు ప్రైవేటు- పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా పాస్ కాలేదు. ఈ ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 99.29శాతం ఉ త్తీర్ణత నమోదు కాగా.. వికారాబాద్‌లో అతి తక్కువగా 73.97శాతం ఉత్తీర్ణత నమోదైంది. పదో తరగతిలో ఈసారి కొత్తగా సబ్జెక్టుల వారీగా మార్కులతో పాటు గ్రేడింగ్ కూడా ఇచ్చారు. ఈ విధనంగా మార్కుల మెమోలు జారీ చేయనున్నారు. మార్కుల మెమోలపైనా సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మా-ర్కులు, గ్రేడ్ పొందుపరిచారు విద్యార్థి పాసయ్యారా..? ఫెయిల్ అయ్యారా...? అనేది మాత్రమే ఫలితాలలో కనిపిస్తుంది. ప్రస్తుతం సిబిఎస్ఇలో సబ్జెక్టులవారీగా మా-ర్కులు, గ్రేడ్లను ముద్రిస్తున్నారు. వాల్యూ ఎడ్యుకేషన్ అండ్ లైఫ్ ఎడ్యుకేషన్, వర్క్ అండ్ కంప్యూటర్ ఎడ్యుకేషన్, ఆర్ట్ అండ్ కల్చరల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ అనే నాలుగు కో కరిక్యులర్ యాక్టివిటీ-స్‌కు సంబంధించిన గ్రేడ్లు కూడా ముద్రించారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
(వాస్తవాల వెలుగులోకి) తెలుగు దినపత్రిక

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇంటింటి సర్వే

తుంగతుర్తి, ఏప్రిల్ 30 (పద్మక్రాంతి ప్రతినిధి):



నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల విచారణ అధికారి నాగారం మండల వ్యవసాయ అధికారి పి.కృష్ణకాంత్ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఇంటింటికి వెళ్లి క్షేత్ర సాయిలో సర్వే నిర్వహించారు. వర్ధమానుకోట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు మొత్తం 41 ఇండ్లకు గాను బుధవారం 21 ఇండ్లకు సంబంధించి విచారణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జలగం అంబేద్కర్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూభారతితో రైతుల సమస్యలు పరిష్కారం





### – రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

పద్మక్రాంతి, ఏప్రిల్ 30 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

భూభారతి చట్టంతో రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ డివిజన్ సర్కిల్ పరిధిలో తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూలర్ డెవలప్మెంట్ (టిజీఐఆర్డీ)కార్యాలయం ఆడిటోరియంలో రాజేంద్రనగర్ మండల తహసిల్దార్ బొమ్మ రాములు ఆధ్వర్యంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఎదురుగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ డివిజన్ ఆర్డీఓ కొప్పుల వెంకటరెడ్డి, గుడిమల్కాపూర్, నార్సింగి మార్కెట్ కమిటీల చైర్మన్లు తలారి మల్లేష్ కోట వేణు గౌడ్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... భూభారతి చట్టం కమిషన్ ఉన్న రైతులు సులభంగా సమస్యలను పరిష్కరించుకొనుటకు అనుకూలంగా ఉ ఒదన్నారు. అనంతరం ఆర్డిఓ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ .... భూభారతి చట్టం ద్వారా ఈ విధంగా సమస్యలను పరిష్కరించుకోవచ్చని చట్టంలో ఉన్న సెక్షన్లను వివరించారు. మండల తహసిల్దార్ వద్ద ఏదైనా పొరపాటు జరిగితే ఆర్డీవో వద్ద అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీవో వద్ద ఏదైనా పొరపాటు జరిగితే జిల్లా కలెక్టర్ వద్ద అప్పిలు చేసుకుని విధంగా ఈ భూభారతి చట్టంలో కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత, డిప్యూటీ తాహాసిల్దార్ క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### చిన్న,సన్నకారు రైతుల అభ్యున్నతికై

## దృష్టి సారించాలి

కేంద్ర వ్యవసాయం రైతు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శివరాజ్ సింగ్ చౌహాన్



పద్మక్రాంతి, ఏప్రిల్ 30 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

దేశంలో వ్యవసాయ రంగం విజయవంతం కావడానికి కీలకమైన సన్న, చిన్న కారు రైతుల అభివృద్ధిపై దృష్టి సారించాలని కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శివరాజ్ సింగ్ చౌహాన్ ఐసిఏఆర్(ఐకార్) సీనియర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన ఐసిఏఆర్ సీనియర్ అధికారులతో సమావేశమై దేశంలో వ్యవసాయ పరిశోధన మరియు అభివృద్ధి పురోగతిపై మరియు అవకాశాలపై ఐ సి ఏ ఆర్ యొక్క వివిధ పరిశోధనల పై సమీక్షించారు. పరిశోధనలో వనరుల సంరక్షణ సాంకేతికతలు, వాతావరణ స్థితిస్థాపకత, రైతు సంక్షేమం సుస్థిరత మరియు రైతులకు తగినంత పౌష్టికాహారం పంపిణీపై దృష్టి సాధించాలని అన్నారు.

## టెన్త్ ఫలితాలో మణికొండ హై స్కూల్ ప్రభంజనం

అభినందనలు తెలిపిన మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి




పద్మక్రాంతి, ఏప్రిల్ 30 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

గండిపేట మండలం మణికొండ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లోఉత్తమ ఫలితాలు సాధించారు. స్కూల్ ప్రథమ స్థానంలో రేష్మా 544 సాధించి స్కూల్ మొదటి ర్యాంక్, ద్వితీయ స్థానంలో స్వాతి 539, తృతీయ స్థానంలో సాయి ప్రియా 535 మార్కులు సాధించారు. మొత్తం 8 మంది విద్యార్థులు 500 గా మార్కులు సాధించారు. 490 ఆపైన 15 మంది విద్యార్థులు మార్కులు, ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు పాఠశాలలో మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఏర్పుల కుమార్, లక్మి శ్రీ నాయకులు శ్రవణ్ కుమార్, భారత్ రెడ్డి, చంద్రశేఖర్, శివగంగా మరియు ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా "పబ్బు మహేష్" గృహప్రవేశం

- ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్,సింగిరెడ్డి పద్మారెడ్డి





మేడిపల్లి,పద్మక్రాంతి:

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ అధ్యక్షుడు పబ్బు సత్యనారాయణ సోదరుడు పబ్బు మహేష్ నూతన గృహప్రవేశం కార్యక్రమం ఎన్ ఐ ఎన్ కాలనీ రోడ్ నెంబర్ 08 లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని పబ్బు మహేష్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివిటి గణేష్,వీరయ్య, వెంకటకృష్ణ, నాగరాజు పబ్బు రమేష్,ఇతర నాయకులు, గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### 10వ తరగతి ఫలితాల్లో

## "శ్రీ చైతన్య హైస్కూల్" విజయకేతనం

- 500 కు పైగా మార్కులు సాధించిన 156 మంది విద్యార్థులు
- విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపల్ సామ అశోక్ రెడ్డి




మేడిపల్లి,పద్మక్రాంతి:

తెలంగాణ రాష్ట్ర స్థాయి 10వ,తరగతి -2025 ఫలితాల్లో ఉప్పల్ డిపో శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించి శ్రీ చైతన్య హైస్కూల్ సత్తాను మరోసారి చాటి చెప్పారు. పాఠశాల విద్యార్థిని బి వర్షిని 589,బి ఉదయప్రియ,జీ సాత్విక్ 586,డి కీర్తన 585, మనస్విని,రిషిధర్ 581,మనీ చందన, నవనీత 580,మార్కులు సాధించగా సుమారు 156 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి అత్యుత్తమ ఫలితాలను సాధించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య హై స్కూల్ ప్రిన్సిపాల్ సామ అశోక్ రెడ్డి విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా సామ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల అంకితభావం, విద్యార్థుల కృషి,పట్టుదల తల్లిదండ్రుల ప్రోత్సాహంతో శ్రీ చైతన్య హైస్కూల్ ఆధునిక విద్యా విధానాలను అవలంబించడం వల్లే అత్యుత్తమ ఫలితాలు సాధించగలిగిందని, సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు విద్యార్థుల తల్లిదండ్రులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సామ శోభారాణి,డైరెక్టర్ సామ అభిషేక్ రెడ్డి ఇతర ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలలోనే ప్రాథమిక విద్య...

- బడిబాట మాదిరిగా ప్రత్యేక డ్రైవ్..
- చిన్నారుల సంఖ్యను పెంచాలి..
- కలెక్టర్ ఎం. హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 30 పద్మక్రాంతి జిల్లా ప్రతినిధి:

అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు మొదటి ప్రాథమిక విద్య అందుతుందని అందుకు ఆంగన్వాడీ సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు సూచించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో బుధవారం జరిగిన ఐసీడీఎస్ ఉద్యోగులు కే. రమ, డీ.ఊర్మిళ పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. నిరుపేదల పిల్లల సంక్షేమానికి అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి లక్షలాది రూపాయలను వెచ్చిస్తోందన్నారు. బాల్యంలో చిన్నారులకు సమతుల్యమైన ఆహారాన్ని అందించి, ప్రాథమిక విద్యను ప్రోత్సహిస్తోందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయడానికి బడిబాట మాదిరిగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చిన్నారుల సంఖ్య పెంచడానికి కృషి చేయాలని సూచించారు. అంగన్వాడీలలో పిల్లలకు ప్రేమ ఆప్యాయత పంచి ప్రాథమిక విద్యను అందిస్తూ, ఆట పాటలలో రాయించేలా సిబ్బంది చొరవ చూపాలని అందుకు అంగన్వాడీ సిబ్బంది అంకితభావంతో పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగులను శాలువాతో ఘనంగా సత్కరించి శేష జీవితం సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి కొండాపురం నర్సింహారావు, సూపరిండెంట్ శశికళ, యశోద, జిల్లాలోని అంగన్వాడీ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తూరులో నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్



కొత్తూరు ఏప్రిల్ 30 (పద్మక్రాంతి)

కొత్తింట్లో ఆనందంగా ఉండాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాతుక పెంటయ్య యాదవ్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడం సుదర్శన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నూతనంగా నిర్మించిన ఇంటిలో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,నందిగామ మండల అధ్యక్షుడు జంగ నరసింహ,మాజీ ఎంపిటిసిలు కుమారస్వామి గౌడ్,కొమ్ము కృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇందూరి శ్రీనివాస్,యువ నాయకుడు నవీన్ చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలకమర్రి నరసింహ,జ్ఞానేష్,శ్రీను నాయక్,గోవింద నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## యాచారం మండల టాపర్ గా సిహెచ్ నికిత

పద్మక్రాంతి,ఏప్రిల్ 30(యాచారం):



సిహెచ్ నికిత 547/600
గున్ గల్ మోడల్ స్కూల్



ఉషశ్రీ 536/600
నక్కర్త మేడిపల్లి

తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం విడుదల చేసిన ఎస్ఎస్సి ఫలితాలలో మండల టాపర్ గా గున్గల్ జడ్.పి.హెచ్.ఎస్ మోడల్ స్కూల్ విద్యార్థిని సిహెచ్ నికిత 547 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. జెడ్ పి హెచ్ ఎస్ నక్కర్త మేడిపల్లి పాఠశాల విద్యార్థిని ఉష శ్రీ 536 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో జడ్.పి.హెచ్.ఎస్ నల్లవెల్లి పాఠశాల విద్యార్థిని కాస మానస 524 మార్కులు సాధించి తృతీయ స్థానంలో నిలిచారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను మండల విద్యాధికారి పాండురంగారెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఉత్తమ ఫలితాల సాధనకు మెరుగైన విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## దేశవ్యాప్తంగా 'కులగణన"జరగాల్సిందే..

కులగణన పై కేంద్రం నిర్ణయం హర్షనీయం

### - తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు చింతల నిర్మలారెడ్డి

మేడిపల్లి,పద్మక్రాంతి:

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని,ఈ సందర్భంగా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యాయురాలు చింతల నిర్మలారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మలారెడ్డి మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించినప్పుడే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి చెందుతాయని,సంపూర్ణ కుల గణన చేసినప్పుడే ఆయా కులాలకు న్యాయబద్ధమైన రిజర్వేషన్లు కల్పించడానికి వీలవుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేసి బీసీ రిజర్వేషన్ల పెంపు,ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలపడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం జనాభా ప్రాతిపదికన విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్స్ పెంచడంతో పాటు చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్స్ కల్పించేదిశగా అడుగులు వెయ్యాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారని చింతల నిర్మలారెడ్డి అన్నారు.



RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## బసవేశ్వర ఆశయ సాధనకు కృషి చేయాలి

### కలెక్టర్ ఎం. హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 30 (పద్మక్రాంతి జిల్లా ప్రతినిధి)భువనగిరి కలెక్టరేట్

కుల మత రహిత సమాజ స్థాపనకు కృషి చేసి మూఢాచారాలను పారద్రోలిన గొప్ప సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వరుడని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు అన్నారు. బుధవారం కలెక్టరేట్లో జరిగిన మహాత్మా శ్రీ బసవేశ్వర 392 వ జయంతి వేడుకలలో ఆయన పాల్గొని బసవేశ్వరుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు సమాజంపై అవగాహన కల్పించిన మొట్ట మొదటి వ్యక్తి బసవేశ్వరుడని శాంతి ప్రేమలకు ఒకరికొకరు పరస్పరం గౌరవించుకోవాలని పిలుపునిచ్చారని, ఆయన మహోన్నతమైన వ్యక్తి అని చెప్పారు. బసవేశ్వరుడి జీవిత చరిత్ర ఈ తరం తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, సమాజ చైతన్యానికి వారు చేసిన కృషి మరువలేమన్నారు. ప్రతి ఒక్కరూ బసవేశ్వరుడి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమాధికారి యాదయ్య , ఎస్సీ కార్పోరేషన్ ఈడీ శ్యాంసుందర్, పలు కుల సంఘాల నాయకులతో పాటు కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# “అరోరా” డీమ్డ్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి





- బలవంతపు పరీక్షలు,ఫీజు వసూళ్లు విరమించుకోవాలి
- 10 రోజులుగా విద్యార్థుల ఆందోళన విచారకరం
- విశ్వవిద్యాలయ యాజమాన్యం విద్యార్థులకు న్యాయం చేయాలి
- -ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

మేడిపల్లి,పద్మక్రాంతి:

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అరోరా డీమ్డ్ విశ్వవిద్యాలయ ఎంబీఏ,ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు విశ్వవిద్యాలయం మధ్యంతరంగా తీసుకొచ్చిన పరీక్ష షెడ్యూల్ ని వెంటనే వెనక్కి తీసుకోవాలని గత పది రోజులుగా ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆందోళనకు ఏఐఎస్ఎఫ్, బి ఆర్ ఎస్ వి విద్యార్థి సంఘాలు మద్దతు తెలియజేశాయి. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ అరోరా విశ్వవిద్యాలయంలో 2023 వ సంవత్సరం ఎంబీఏ,ఎంసీఏ విద్యార్థులు దాదాపు 240 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగింది. అడ్మిషన్ తీసుకునే ముందు కేవలం కోర్స్ కి సంబంధించిన పరీక్షలు మాత్రమే నిర్వహిస్తాం. ఇతర ఎటువంటి పరీక్షలు కానీ ఫీజులు కానీ ఉండవు అని యాజమాన్యం తెలియజేయడం జరిగింది. కానీ ఇంకో 4 నెలల వ్యవధిలో కోర్స్ పూర్తి కావస్తున్న తరుణంలో అర్ధాంతరంగా ఇతర పరీక్షలు రాయాలని, విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తు,మేము విధించిన పరీక్షలు రాయకపోతే మిమ్మల్ని ఫెయిల్ చేస్తామని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ విషయంలో విశ్వవిద్యాలయ యాజమాన్యం మొండి వైఖరికి పోకుండా విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తెసుకోవాలని, అడ్మిషన్ తీసుకునే ముందు మీరు చెప్పిన మాట ప్రకారం పరీక్షలు నిర్వహించి,విద్యార్థుల విలువైన భవిష్యత్తు కాపాడాలని, వారికి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. లేని యెడల విద్యార్థులను న్యాయం జరిగేంతవరకు వారికి అండగా ఉంటూ.. పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ ధర్నాలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎండీ అన్వర్, ఉపాధ్యక్షులు హరీష్,నాయకులు ఆదిత్య, జెక్క సాయి,ఆకాష్, బి ఆర్ ఎస్ వి నాయకులు,వందలాదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో

## విజ్ఞాన్ విద్యార్థుల ప్రభంజనం



ఎ. సుమీత్ 575/600



శశి 563/600

పద్మక్రాంతి, ఏప్రిల్ 30(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

బడంగ్ పేట్ పరిధిలోనీ విజ్ఞాన్ విద్యాసంస్థల విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో100% ఉత్తీర్ణత విజ్ఞాన్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ విద్యార్థులు సాధించారు. ఏ సుమిత్ 575 మార్కులు సాధించి మొదటి స్థానంలో సిహెచ్. శశి 563 రెండవ స్థానంలో నిలిచారు. సందర్భంగా సుమిత్ , శశిలను పాఠశాల కరస్పాండెంట్ మరి నిత్య నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## అకింత్ సర్వాకు ఘనంగా వీడ్కోలు పలికిన బార్ అసోసియేషన్



పద్మక్రాంతి, ఏప్రిల్ 30 (రాజేంద్రనగర్ ప్రతినిధి):

రాజేంద్రనగర్ 13 అడిషనల్ ఎమ్ ఎమ్ కోర్టు జడ్జి అకింత్ సర్వ వరంగల్ జిల్లా నర్సంపేట్ కోర్టుకు బదిలీ కావడంతో రాజేంద్రనగర్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే యాదగిరి, ప్రధాన కార్యదర్శి బంధయ్య,జాయింట్ సెక్రెటరీ జ్ఞానేశ్వర్ చారి, కోశాధికారి వి. లక్ష్మయ్య, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ కె. కిరణ్ కుమార్, మహిళా ప్రతినిధులు ఆర్.అనిత ఎగ్జిక్యూటివ్ నెంబర్లు యశ్వంత్, రమేష్ పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎస్ బి పల్లిలో తీరిన దాహార్తి

- మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు
- గ్రామంలో జరగబోయే బీరప్ప జాతరకు సొంత నిధులు రూ.2 లక్షలతో బోరు వేయించి బోరు మోటర్ ఇప్పించిన మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్

కొత్తూరు,ఏప్రిల్ 30 ( పద్మక్రాంతి ప్రతినిధి ):



కొత్తూరు మండలంలోని ఎస్ బి పల్లిలో గ్రామంలో జరగబోయే బీరప్ప జాతరకు సొంత నిధులు రూ.2 లక్షల తో బోరు వేయించి బోరు మోటర్ ను మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ ఇప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత కొంతకాలంగా తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులకు మరియు జాతరకు ఇచ్చేసే వేలాదిమంది భక్తులకు ఈ బోరు మోటర్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. నీరు పుష్కలంగా రావడంతో ఎస్ బి పల్లి ప్రజలు సంతోష వ్యక్తం చేసి మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో మెరిసిన సర్కారు బడి విద్యార్థులు

**పదవ తరగతి ఫలితాలలో ఘన విజయం సాధించిన సర్కారు బడి విద్యార్థులు**

కొత్తూరు, ఏప్రిల్ 30 ( పద్మక్రాంతి ప్రతినిధి ):



పదో తరగతి పరీక్షా ఫలితాల్లో కొత్తూరు మండల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. మెత్తంగా 291 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పరీక్ష రాయగా 215 మంది పాసై 74% శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో టీజీటీడబ్ల్యూఆర్ఎస్ కొత్తూరు లో చదువుతున్న విద్యార్థి కె. ఆంజనేయులు అందరి కంటే ఎక్కువగా 514 మార్కులు సాధించి టాపర్ గా నిలిచాడు. తర్వాతి స్థానాల్లో కొత్తూరు జడ్పీహెచ్ ఎస్ విద్యార్థులు ఏండీ సద్దాం 508 మార్కులు, అక్షయ 505 మార్కులు సాధించి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. తర్వాత జెస్సి, పెంజర్ల జడ్పీహెచ్ ఎస్ టాపర్ గా, చరణ్య, గూడూరు జడ్పీహెచ్ ఎస్ టాపర్ గా, కీర్తన, కెజీబీవీ కొత్తూరు పాఠశాల టాపర్ గా, మాధురి, ఇన్ములనర్వ జడ్పీహెచ్ ఎస్ టాపర్ గా, నందిని, సిద్దాపూర్ జడ్పీహెచ్ ఎస్ టాపర్ నిలిచారు. అలాగే మండలంలో ప్రయివేటు, ప్రభుత్వ విద్యార్థులు మొత్తం కలిపి 563 మంది పరీక్షలు రాయగా 471 మంది పాసై 83.66% ఉత్తీర్ణత సాధించారు. బాలికలు 81.53% ఉత్తీర్ణత సాధిస్తే బాలురు 85.47%ఉత్తీర్ణత సాధించడం విశేషం.

## అక్రమ నిర్మాణాలను కూల్చిన రెవెన్యూ అధికారులు

పద్మక్రాంతి, ఏఫ్రిల్ 30 (రాజేంద్రనగర్ ప్రతినిధి):



రాజేంద్రనగర్ మండల్ బుద్వేల్ గ్రామంలోని మానస హిల్స్ యందు అక్రమంగా వెలిసిన నిర్మాణాలను రాజేంద్రనగర్ మండల రెవెన్యూ అధికారులు నేలమట్టం చేశారు. మండల తహసిల్దార్ బొమ్మ రాములు ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది భారీ పోలీసు బందోబస్తుతో అక్రమ కట్టడాలను కూల్చివేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా కట్టడాలు చేపడితే ఎంతటి వారైనా కఠినంగా వ్యవహరిస్తామని తహసిల్దార్ హెచ్చరించారు.

## బోడుప్పల్లో “శ్రీ గురు బసవేశ్వర స్వామి” జయంతి

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న కొత్త కిషోర్ గౌడ్,తుప్పత్ ఆనంద్**

మేడిపల్లి,పద్మక్రాంతి:



మహాత్మ “శ్రీ గురు బసవేశ్వర స్వామి” జయంతి కార్యక్రమాన్ని రామ్ శెట్టి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్ మేడ్చల్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు తుప్పత్ ఆనంద్ బోడుప్పల్ వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షులు నాగేంద్ర పాటిల్,బోడుప్పల్ లో ఉన్న వివిధ కాలనీల వీరశైవ లింగాయత్ కుటుంబ సభ్యులు,సాయి నరేందర్,జమ్మా సురేష్,రామ్ శెట్టి, విజయకుమార్,బసవేశ్వర జయంతి సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

# కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెంచాల్సిందే

రెబ్బెన ఏప్రిల్ 30,(పద్మక్రాంతి):




చాలాకాలం నుండి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెరగకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. గోలేటిలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్రాజ్ శ్రీనివాస్ రావు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు లేకపోతే జీ ఓ నెంబర్ 22 ప్రకారం కానీ నెలకు రూపాయలు రూ.25,000 తగ్గకుండా హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మే డే సందర్భంగా స్వయానా కార్మిక మంత్రి కూడా అయిన ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి వేతనాలు పెంచుతూ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల జీతాల పెంపుదల, ఈఎస్ఐ వైద్య సౌకర్యం, 2022 సెప్టెంబర్ 26న సెంట్రల్ లేబర్ అధికారుల సమక్షంలో జరిగిన ఒప్పందంలోని విషయాలను అమలు చేయాలని చేస్తున్న పోరాటాలలో టీబీజీకేస్ ప్రత్యక్షంగా పాల్గొంటుందన్నారు. నిరసన దీక్షకు సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆయనతో పాటు మారిన వెంకటేష్, మత్తు సమ్మయ్య పాల్గొన్నారు.



## పదవ తరగతి ఫలితాల్లో రికార్డుల మోత మోగించిన

# శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు

పద్మక్రాంతి, ఏప్రిల్ 30(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):

పదవ తరగతి ఫలితాల్లో ఇబ్రహీంపట్నం శ్రీచైతన్య స్కూల్ రికార్డుల మోత మోగించింది. మొత్తం విద్యార్థుల సంఖ్య 57 కాగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు 550 మార్కులు పైబడి 12 మంది, 500 మార్కులు పైబడి 35 మంది మార్కులు సాధించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల కృషితో అత్యుత్తమ ఫలితాలు సాధించినందుకు మాకు ఎంతో సంతోషాన్ని, సంతృప్తిని కలిగించిందని ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను తెలంగాణా శ్రీచైతన్య విద్యాసంస్థల ఛైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య , ఎజిఎం సయ్యద్ ఖాశిం అలీ, జోనల్ కోఆర్డినేటర్ దొంతికుర్తి రమేష్ లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ డి. రాకేష్, వైస్ ప్రిన్సిపాల్ శ్రావణీ, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## మనుషులంతా ఒకటే అని చాటిచెప్పిన మహనీయుడు



పద్మక్రాంతి, ఏప్రిల్ 30, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):

కులం మతం కాదు మనుషులంతా ఒక్కటేనని చాటి చెప్పిన మహనీయుడు మహాత్మ గురు బసవేశ్వరుడు అని విద్యుత్ శాఖ ఎస్ ఈ శ్రీనాథ్ అన్నారు. శ్రీ మహాత్మా గురు బసవేశ్వర 892 వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి లోని విద్యుత్ శాఖ కార్యాలయం ఆవరణలో సంగారెడ్డి జిల్లా శ్రీ మహాత్మా గురు బసవేశ్వర విద్యుత్ సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మహాత్మా బసవేశ్వరునితోపాటు మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ శ్రీనాథ్ మాట్లాడుతూ... సమాజంలో ఉన్న అనేక మూఢాచారాలను పారద్రోలి కులమత రహిత సమాజాన్ని నిర్మించడానికి కృషిచేసిన ప్రముఖ సంఘ సంస్కర్త శ్రీ బసవేశ్వర అని అన్నారు. కర్మకాండల బంధాల్ని త్యజించిన మహనీయుడు, నిస్వార్థపరుడు మాత్మ బసవేశ్వరుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా అధికారులకు, కార్మిక సోదరులు తదితరులకు బసవ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సభ్యులు రామేశ్వర స్వామి, రాజేశ్వరస్వామి, విద్యుత్ శాఖ ఉద్యోగులు శివకుమార్, సతీష్ కుమార్ శ్రీకాంత్, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

RNI No : TELTEL/2022/85167

పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

# ధాన్యం కొనుగోళ్లకు ప్రాధాన్యతనివ్వాలి.






- అకాల వర్షాల పట్ల జాగ్రత్తలు వహించాలి.
- మిల్లర్లు తరుగు తీయవద్దు
- రానున్న 15 రోజులు అతి ముఖ్యం
- కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు ఉత్తమ్, తుమ్మల.

యాదాద్రి భువనగిరి జిల్లా, ఏప్రిల్ 30 (పద్మక్రాంతి ప్రతినిధి):

ధాన్యం సేకరణకు జిల్లా కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ, సంబంధిత అధికారులు రానున్న 15 రోజులు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి కొనుగోళ్ల లక్ష్యం చేరుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.

ధాన్యం కొనుగోళును పక్కా ప్రణాళికలతో సేకరించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలలో ధాన్యం కొనుగోళ్లపై హైదరాబాద్ నుంచి బుధవారం పౌర సరఫరాల శాఖ కమీషనర్ డీఎస్ చౌహాన్తో కలిసి మంత్రులు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతు ధర పొందడానికి వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేయాలని, మద్దతు ధర ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఏ గ్రేడ్ రకం ధాన్యానికి ప్రభుత్వ మద్దతు ధర రూ.2320, కామన్ రకానికి రూ. 2300 ప్రకటించిందన్నారు. ధాన్యం కొనుగోలులో రైతులు ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలో రెండు ధాన్యం ఆరబెట్టే యంత్రాలు కొనుగోలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైతే మధ్యంతర గోదాములలో ధాన్యం నిల్వ చేయాలన్నారు. వర్షం వచ్చేఅవకాశం ఉంటే కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లులకు తరలించడాన్ని వేగవంతం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సేకరించిన ధాన్యం అన్ లోడింగ్ కు మిల్లర్లు సహకరించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కొంతమంది మిల్లర్లు పలు కారణాలతో హెచ్ఎంటీ, ఆర్ఎన్ఆర్, 1638 ధాన్యం రకాలలో నూకలు ఎక్కువగా అవుతున్నాయని చెబుతూ మిల్లుల వద్ద ధాన్యం దించుకోవడం లేదని తెలిసిందని, అది సరైన పద్ధతి కాదన్నారు. అంతే కాకుండా క్వింటాలుకు తరుగు పేరుతో ఐదునుంచి ఆరు కిలోల మేర తొలగిస్తున్నారని ఫిర్యాదులున్నాయని, ఎట్టి పరిస్థితుల్లో మిల్లర్లు తిరుగు తీయవద్దని చెప్పారు.

### ధాన్యం సేకరణకు 15 రోజులు ముఖ్యం: కమిషనర్.

ధాన్యం సేకరణలో రానున్న 15 రోజులు అతి ముఖ్యమని పౌర సరఫరాల కమీషనర్ డీఎస్ చౌహాన్ అన్నారు. ఈసమయంలో సంభందిత శాఖల అధికారులు సమన్వయంతో అప్రమత్తంగా ఉండి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. ఎండ వేడిమి అధికంగా ఉన్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. కలెక్టర్ ఎం. హనుమంతరావు ప్రభుత్వ ఆదేశాలతో యాదాద్రి భువనగిరి జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతోందని ఎలాంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ ఎం. హనుమంతరావు స్పష్టం చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 366 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 76 వేల 561 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని అందుకు 176.82 కోట్లకు గాను 85.66 లక్షలు చెల్లింపులు చేశామని వివరించారు. ధాన్యం కొనుగోలు లక్ష్యం సాధిస్తామని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి టీ. నాగిరెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి, డీఎం హరిక్రిష్ణ, డీసీవో మురళి, డీఏవో నీలిమ తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి ఫలితాలలో మెరిసిన సర్కారు బడి విద్యార్థులు

పద్మక్రాంతి, ఏప్రిల్ 30(ఇబ్రహీంపట్నం ప్రతినిధి):







మార్చి 2025 పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఎలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనపరిచారు. ఈ పాఠశాలలోని విద్యార్థులు అందరు నూటికి నూరు శాతం పాస్ అయ్యి పాఠశాల చరిత్రను తిరగరాశారు. గ్రామ ప్రముఖులు, యువకులు, పూర్వ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అందరు ఈ ఫలితాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల కృషికి అభినందనలు తెలియజేశారు. 500 మార్కుల పైన సాధించిన విద్యార్థుల ఆరుగురు కాగా 400 పైన సాధించిన13మంది విద్యార్థులు ,మొత్తం 24 మంది విద్యార్థుల్లో 19 మంది విద్యార్థులు 400 పైన మార్కులు సాధించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. గుంటి సుధీర్ 533 మార్కులు సాధించి పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానాన్ని, కొత్త వంశీ గౌడ్ 526 మార్కులు సాధించి ద్వితీయ స్థానాన్ని, ఎక్కే శ్రీనిధి 522 మార్కులు సాధించి తృతీయ స్థానాన్ని సాధించారు. ఇదే విధమైన కృషిని కొనసాగిస్తూ ఎలిమినేడు పాఠశాలను జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్నత స్థానంలోకి తీసుకెళ్లాలని గ్రామస్తులు, తల్లిదండ్రులు ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషిని అభినందించారు.

## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

పద్మక్రాంతి, ఏప్రిల్ 30, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/మిడ్జిల్ :



మిడ్జిల్ మండలంలో అర్హత కలిగిన పేదలకు ఇందిర ఇండ్లు మంజూరు చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేయాలని మిడ్జిల్ మాజీ సర్పంచ్ శారద వెంకటయ్య తెలిపారు. బుధవారం మిడ్జిల్ మండల కేంద్రంలో అధికారులతో కలిసి పేదల ఇండ్లను ఎంపిక చేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో మిడ్జిల్ మండలంలో 4 వేల వరకు లబ్ధిదారులు ఎంపిక చేసేందుకు టార్గెట్ గా పెట్టుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే మండలానికి 4000 మంది నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. దీనికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధికారులు పూర్తిస్థాయిలో సహకారం అందించాలని కోరారు. మండల పార్టీ నాయకులు ఊరూరా క్షేత్రస్థాయి పరిశీలన పాల్గొనాలన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అర్హత కలిగిన నిరుపేదలను ఎంపిక చేసేందుకు అధికారులతో సహకరించాలని కోరారు. ఎలాంటి అవినీతి అక్రమాలకు అవకాశం లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనలో మిడ్జిల్ ఎంపీడీవో గీతాంజలి, మాజీ ఎంపీటీసీ గౌస్, సంపత్ నాయకులు రాము గౌడ్, శివగౌడ్, ఆంజనేయులు, రమేష్, శివయ్య, పంచాయతీ సెక్రెటరీ సాయన్న తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి.



పద్మక్రాంతి, ఏప్రిల్ 30, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :

మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు, అమరచింత, నర్వ,మరికల్, ఉట్కూర్, మక్తల్ మండలాల్లో జరిగిన వివిధ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ వేడుకలలో నారాయణపేట జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి భాస్కర్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కంబళాపురం రాము, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, రేచింతల శ్రీనివాస్, ఆత్మకూరు మండల బీజేపీ అధ్యక్షుడు అశోక్ భూపాల్, ఉట్కూర్ మండల బీజేపీ అధ్యక్షుడు రమేష్, యాదవరెడ్డి, విజయ్ రామ్, నాగేశ్వర్ రెడ్డి, అశోక్ నందా పాల్గొన్నారు.

## టెన్త్ ఫలితాలలో చైతన్య భారతి హై స్కూల్ ప్రభంజనం.

**అభినందనలు తెలిపిన కరస్పాండెంట్ వై.రాజేందర్ రెడ్డి.**

పద్మక్రాంతి, ఏప్రిల్ 30, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :





మిడ్జిల్ మండలం కేంద్రంలో చైతన్య భారతి హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లోఉత్తమ ఫలితాలు సాదించారు. ఇందులో జశ్వంత్ 563/ 600, మధులత 554/600, శాతం సాధించారు. స్కూల్ మొత్తం 23 విద్యార్థులు ఉత్తమ ఫలితాలు కనబరిచిన విద్యార్థులకు పాఠశాలలో కరస్పాండెంట్ వై. రాజేందర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.




## మైనర్ లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వొద్దు.

- డ్రైవింగ్ చేస్తే జరిమానా విధింపు.
- మహబూబ్ నగర్ ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిక.

పద్మక్రాంతి, ఏప్రిల్ 30, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో / మిడ్జిల్ :



మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ అధికారి డి. జానకి, ఐ.పి.ఎస్. ఆదేశాల మేరకు, వేసవి సెలవుల్లో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపడం వంటి ప్రమాదకర చర్యలను అరికట్టే ఉద్దేశంతో మహబూబ్ నగర్ పట్టణంలో ట్రాఫిక్ విభాగం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. ఈ ప్రత్యేక డ్రైవ్ను ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ భగవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నడిపారు. ఈసందర్భంగా మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన కేసులలో, వారి తల్లిదండ్రులను ట్రాఫిక్ పోలీస్ స్టేషన్కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. సురక్షిత రహదారి ప్రయాణం గురించి అవగాహన కల్పించడమే కాకుండా, ప్రతి తల్లిదండ్రులకు రూ.1500 జరిమానా విధించారు.

ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భగవంత్ రెడ్డి మాట్లాడుతూ..వాహనాల నడపడం అనేది పూర్తిగా బాధ్యతతో కూడిన చర్య అన్నారు. మైనర్లు వాహనాలు నడపడం వల్ల వారు మాత్రమే కాదు, ఇతర ప్రయాణికుల ప్రాణాలకూ ప్రమాదం ఏర్పడుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండి పిల్లలకు వాహనాలు ఇవ్వకుండా, వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## టెన్త్ ఫలితాల్లో మాంటిసోరి హైస్కూల్ విజయకేతనం

- కొత్తూరు మండల టాపర్ గా యు.కీర్తన 582/600 ఆర్.స్పందన 581/600
- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ జాండగూడెం సుదర్శన్ గౌడ్

కొత్తూరు, ఏప్రిల్ 30 ( పద్మక్రాంతి ప్రతినిధి):





తెలంగాణ రాష్ట్ర టెన్త్ బోర్డు బుధవారం ప్రకటించిన ఫలితాలలో కొత్తూరు మాంటిసోరి హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మండల స్థాయి ర్యాంకులు సాధించి విజయభేరి మోగించారని పాఠశాల కరస్పాండెంట్ జాండగూడెం సుదర్శన్ గౌడ్ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థులు యు కీర్తన 600 మార్కులకు గాను 582 సాధించి పట్టణంలో టౌన్ టాపర్ గా నిలిచింది. అదేవిధంగా ఆర్.స్పందన 581/600 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు.మార్కులు సాధించిన విద్యార్థులకు,అధ్యాపకులకు, తల్లిదండ్రులకు,అభినందనలు తెలియజేశారు.

## బెల్లంపల్లి ఏరియాలో 139 వ మే డే దినోత్సవం





రెబ్బెన,ఏప్రిల్30,(పద్మక్రాంతి):

బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 139 వ మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ యూనియన్ ఖైరగూడ ఫిట్ కార్యదర్శి మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహిళలకు సింగరేణి కలరిస్ వర్కర్స్ యూనియన్ గోలేటి బ్రాంచ్ కార్యదర్శ నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన మహిళా ఉద్యోగస్తులకు శైలజ, తేజస్విని, పద్మ, మమత, డి అర్చన, మాస్ ఆడి లికిత,కృష్ణవేణి, బాయ్ అమ్మ, జనరల్ మేనేజర్ శ్రీ విజయ భాస్కర్ రెడ్డి, బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, అధికారులు గని మేజర్ జై శంకర్ చేతులు మీదుగా గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి అధికారులు సీఎంఓఏ ఏరియా సెక్రెటరీ వీరన్న , ఎస్ ఓ టు జీఎం రాజమల్లు , ఉమాకాంత్ , ఏరియా ఉపాధ్యక్షులు బయ్య మొగిలి ఆర్గనైజింగ్ సెక్రటరీలు జూపాక రాజేష్, కే కిరణ్, బీ జగ్గయ్య,నాయకులు, పుట్ట అంజయ్య, లక్ష్మీనారాయణ, రారాజు, సంతోష్ కుమార్, రెబ్బ స్వామి, గణేష్, జీఎం కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో నాగారం మండల టాపర్ బి.నందకుమార్

నాగారం,తుంగతుర్తి, ఏప్రిల్ 30 (పద్మక్రాంతి ప్రతినిధి):



నాగారం మండల ఎం.జె.పి.బి.టి కి చెందిన విద్యార్థి బి.నందకుమార్ 568/600 మార్కులతో నాగారం మండల టాపర్ గా నిలిచాడు. సెంకండ్ ర్యాంకర్ గా ఎస్.హర్షవర్ధన్ రెడ్డి 551/600 సాధించడంతో మండల ప్రజలు విద్యార్థులకు ,వారి పాఠశాలల యాజమాన్యాలకు అభినందనలు తెలియజేశారు.



## నీట మునిగి గుర్తు తెలియని వ్యక్తి మృతి...



పాపన్నపేట. ఏప్రిల్. 30(పద్మక్రాంతి)

ప్రమాదవశాత్తూ నీట మునిగి ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయం సమీపంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది.ఏఎస్సై గాలయ్య తెలిపిన వివరాల ప్రకారం...సుమారు 55-60 ఏళ్ల వయస్సు ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆలయం ముందు ఉన్న నదీపాయ వద్దకు వెళ్లాడు.ప్రమాదవశాత్తూ నీట మునిగి పోయాడు.అక్కడే ఉన్న స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.వారు ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.మృతుడి ఒంటిపై బ్రౌన్ కలర్ నిక్కరు మాత్రమే ఉందని ఎస్సై తెలిపారు.మద్యం మత్తులో స్నానానికి వెళ్లి ప్రమాదవశాత్తూ నీట ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.సంబంధీకులు ఎవరైనా ఉంటే ఎస్సై శ్రీనివాస్ గౌడ్ 8712657920 సంప్రదించాలని సూచించారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

## జిల్లాస్థాయి చదరంగం ఎంపిక పోటీలు

రెబ్బెన,ఏప్రిల్30,(పద్మక్రాంతి):



కొమరం భీమ్ జిల్లాస్థాయి చదరంగం ఎంపిక పోటీలను మే 4వ తేదీన మంచిర్యాల జిల్లా మందమర్రి లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ సంపత్ కుమార్ ఉమ్మడి జిల్లా చెస్ కన్వీనర్ ఈగ కనకయ్య లు ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 7అండర్ 9 విభాగాలలో ఎంపిక పోటీలు ఉంటాయని అలాగే అండర్ 15 బాలబాలికలకు ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించ డం జరుగుతుందన్నారు. పోటీలలో పాల్గొన్నదలచిన క్రీడాకారులు ఈ నెల3 వ తేదీలోగా 200 రూపాయల ప్రవేశ రుసుముతో చీఫ్ ఆర్బిటర్ అంబాల కల్పన వద్ద తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు పూర్తి వివరాలకు 8978 146 456 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చిత్ర స్కూల్ ఆఫ్ ఆర్ట్



పద్మక్రాంతి, ఏప్రిల్ 30, ( సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ):

చిత్ర స్కూల్ ఆఫ్ ఆర్ట్ విద్యార్థులు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ లో చోటు సంపాదించుకున్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్ ఎస్ కె భవన్లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. భగవాన్ శ్రీకృష్ణుని సంబంధించిన 108 పెయింటింగ్స్ ను వేసి రికార్డు సాధించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ అదనపు ఎస్పీ సంజీవరావు, టీ వై ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కూన వేణుగోపాలకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలుగా నిలిచిన విద్యార్థులకు వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సర్టిఫికెట్ మెడల్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ కోఆర్డినేటర్ బింగి నాగేందర్ గౌడ్, చిత్ర స్కూల్ ఆఫ్ ఆర్ట్ డైరెక్టర్ జగదీశ్వర్, దీప, పర్సనల్ అడ్వైజర్ ప్రసన్నలక్ష్మి వివిధ పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఎం.ఏ.టి లో వృద్ధులకు ప్రత్యేకమైన స్పెషాలిటీ.



హైదరాబాద్. ఏప్రిల్. 30 (పద్మక్రాంతి)

హెూమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ , స్ట్రీట్ నం.1 లో హెూమియో వైద్య పితామహుడు డా.హనిమన్ జయంతిని పురస్కరించుకొని వృద్ధులకొరకు ప్రత్యేక ఔట్ పేషెంట్ స్పెషాలిటీని ప్రముఖ జర్నలిస్టు , తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా.జితేందర్ రావు తనుగుల చేతుల మీదుగా ప్రారంభించారు.

ముందుగా డా.శామ్యూల్ హానిమన్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. వృద్ధుల స్పెషాలిటీలో సేవలు అందించడానికి సీనియర్ హెూమియోపతి వైద్యుడు డా.జి. దుర్గాప్రసాద్ రావు ప్రతి రెండు మరియు నాలుగవ గురువారం సాయంత్రం 4 గం. నుండి 5 గం. వరకు అందుబాటులో ఉంటారని మెడికల్ డైరెక్టర్ డా.కె.గోపాలకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్లినికల్ రీసెర్చ్ ఇన్ హెూమియోపతి క్లినికల్ డైరెక్టర్ డా. వేణుగోపాల్ గౌరి , డా. ముస్కాన్ అగర్వాల్ , డా.ఆదిత్య ,డా. సి.ప్రగతి , ఇంటర్న్స్ డా.క్రిస్తా , డా. బ్యూల పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం ధ్రువపత్రాల పరిశీలన



రెబ్బెన,ఏప్రిల్,30,(పద్మక్రాంతి):

తిర్యాణి మండలంలోని ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో బుధవారం రాజీవ్ యువ వికాసం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తిర్యాణి ఎంపీడీవో వేముల మల్లేష్ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించారు ధ్రువపత్రాలను పరిశీలించి అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది ఆయా శాఖల అధికారులు యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి.

### జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్.

పద్మక్రాంతి ఏప్రిల్ 30, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో / మిడ్జిల్ :



శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో పనిచేసిన ఎస్ఐ భవనయ్య పదవీ విరమణ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ పూలమాలలు వేసి శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

ఎస్ఐ, భవనయ్య, 1984 బ్యాచ్ లో కానిస్టేబుల్ గా ఎంపికై 41 సంవత్సరాల సర్వీస్ లో ఎస్సైగా పోలీసు శాఖలో అమూల్యమైన సేవలు అందించారన్నారు. పదవి విరమణ పొందుతున్న నలుగురు ఉద్యోగులను పోలీసు శాఖలో కానిస్టేబుల్ గా, హెడ్ కానిస్టేబుల్ గా, ఏ.ఎస్.ఐగా, ఎస్.ఐగా పదోన్నతి పొందారని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా పోలీసు శాఖ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈకార్యక్రమంలో ఏవో రుక్మిణి భాయ్, ఆర్ఐ కృష్ణయ్య, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతిలో మెరిట్ సాధించిన దేవేంద్ర విద్యా ఆణిముత్యాలు.

- 94 శాతం ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు.
- మహేశ్వరం, కందుకూరు మండలాలలోనే టాప్ గా నిలిచిన దేవేంద్ర విద్యాలయ.
- గత 18 సంవత్సరాలుగా ఉత్తమ ఫలితాలు.
- వేముల శ్రీలక్ష్మి 585/600 సాధించిన విద్యార్థిని.

పద్మక్రాంతి, ఏప్రిల్ 30, (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి):

పదవ తరగతి ఫలితాలలో దేవేంద్ర విద్యాలయ విద్యార్థులు మెరిట్ ఫలితాలు సాధించారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా గత 18 సంవత్సరాలుగా విజయం సాధిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి దూరదృష్టితో కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో మాజీ హెూంమంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు తూళ్ళ దేవేందర్ గౌడ్ చొరవ తీసుకుని రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీలో దేవేంద్ర విద్యాలయాన్ని స్థాపించారు. ఈ విద్యాలయంలో ఏకంగా గత 18 సంవత్సరాల నుంచి పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ విజయకేతనం ఎగురవేస్తుంది. కార్పొరేట్ పాఠశాలలు ఎన్నో ఉన్నా దేవేంద్ర విద్యాలయంలోని విద్యా నిబద్ధతకు తట్టుకోలేకపోతున్నాయి. కాగా బుధవారం విడుదలైన పదవ తరగతి ఫలితాలలో అత్యధికంగా 94 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు మొత్తం 90 మంది ఉండగా 85 మంది విద్యార్థులు ఉత్తీర్నులయ్యారు. ఇందులో వేముల శ్రీలక్ష్మి 585/600, కె. సాయి చరణ్ రెడ్డి 577/600, జి. సౌమ్య 562/600, అహేభ తబస్సుమ్ 554/600, జాపాల తపస్విని 554/600

ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు దేవేంద్ర విద్యాలయ చైర్మన్ తూళ్ల దేవేందర్ గౌడ్, దేవేంద్ర విద్యాలయ డైరెక్టర్ తూళ్ళ విజయేందర్ గౌడ్, కరస్పాండెంట్ తూళ్ళ శ్వేత, ప్రిన్సిపాల్ మాధవీ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ ఉషారాణి అభినందనలు తెలిపారు.



వేముల శ్రీలక్ష్మి 585/600



కె .సాయి చరణ్ రెడ్డి 577/600



జి . సౌమ్య 562/600



అహేబ తబస్సుమ్ 554/600



జాపాల తపస్విని 554/600

## దేశానికి దిక్సూచి నాడు బెంగాల్... నేడు తెలంగాణ.

- సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం.
- తెలంగాణ ప్రభుత్వ చర్యల ఒత్తిడితోనే కేంద్రం కులగణనకు అంగీకారం.
- ఒక బీసీ బిడ్డగా... మంత్రిగా సంతోషించా
- కేంద్ర క్యాబినెట్ నిర్ణయంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు.

హైదరాబాద్, ఏప్రిల్ 30,(పద్మక్రాంతి ప్రతినిధి):



మన దేశానికి దిక్సూచిగా నాడు బెంగాల్ ఉంటే... నేడు తెలంగాణని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. సామాజిక దృక్పథం కలిగిన తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగణనకు అంగీకారం తెలిపిందని ఆమె అన్నారు. ఇది తమ నాయకుడు రాహుల్ గాంధీ ఆశ, ఆశయమని... తమ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల కృషి అని సురేఖ అభిప్రాయపడ్డారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని సురేఖ వ్యాఖ్యానించారు. ఈపరిణామాల పట్ల ఒక బీసీ బిడ్డగా... బీసీ మంత్రిగా ఎంతగానో సంతోష పడుతున్నట్లు ఆమె వ్యాఖ్యానించారు. కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ నిర్ణయంపై రాష్ట్ర మంత్రి కొండా సురేఖ బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేసే జనాభా లెక్కల్లో కులగణన చేస్తామనడం తెలంగాణ ప్రభుత్వ సంపూర్ణ విజయమని మంత్రి సురేఖ చెప్పుకొచ్చారు. తమ నాయకుడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా సామాజిక అసమానతలు, కుల రుగ్మతలు తొలగించడానికి దేశవ్యాప్తంగా కుల గణన చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. రాష్ట్రంలో తమ మా ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు మంత్రి సురేఖ చెప్పారు.

## రాజకీయ జీవితంలో ఎన్నో అవరోధాలను అధిగమించిన వ్యక్తి వాజ్ పేయ్.

- రాజనీతికి నిలువుటద్దం వాజ్ పేయ్.
- మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్.

రంగారెడ్డి జిల్లా, ఏప్రిల్ 30 (పద్మక్రాంతి ప్రతినిధి):



వాజ్ పేయ్ రాజకీయ జీవితంలో ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ రాజనీతికి నిలువుటద్దంలా నిలిచారని మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ తెలిపారు. భారతరత్న అటల్ బిహారి వాజ్ పెయ్ శత జయంతి ఉత్సవ విరాసత్ సమ్మేళన కార్యక్రమం బిజెపి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మిద్దె సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజభూపాల్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి చేవెళ్ల పార్లమెంటు సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ...

భారతరత్న ఉత్తమ పార్లమెంటేరియన్ భారత్ చరిత్రలో వాజ్ పేయ్ ని మించిన నాయకులు లేరని అన్నారు. సర్వ చతు-ర్భుజి ద్వారా దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు నిర్మించారని కొనియాడారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ ద్వారా వాజ్ పేయ్ కన్న కళ నిజం కాబోతుందనన్నారు. అంత్యోదయ పథకం ద్వారా నిరుపేదల కడుపు నింపారని అయన గుర్తు చేశారు. 1980 న బొంబాయిలో జరిగిన మొదటి సభలో ఆయన కన్న కల చీకటి అస్తమిస్తుందని, సూర్యుడు ఉదయిస్తాడు, కమలం వికసిస్తుంది అన్న ఆయన కల ఇప్పుడు నిజం కాబోతుందని చెప్పారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో భాస్వరమై నినదించిన వాజ్పేయి స్వరం, తొలి ప్రధాని నెహ్రూ ప్రశంసలు పొందిందన్నారు. ఆ తర్వాత ఎమర్జెన్సీ గ్రహణంలోనూ దేదీప్యమానంగా ప్రకాశించిందని అన్నారు. జనసంఘ్ సభ్యుడిగా క్రమశిక్షణ, చిత్తశుద్ధి కలిగిన ఆయన శ్యామాప్రసాద్ ముఖర్జీ దృష్టిలో పడి, కార్యదర్శిగా వాజ్ పేయ్ సేవలు అందించారని పేర్కొన్నారు. ఆ తరవాత ఒక్కో మెట్టు ఎక్కుతూ సంఘ్ కీలక నేత అయ్యారని గుర్తు చేశారు.

ప్రోక్రాన్ ద్వారా అణు పరీక్షలు నిర్వహించి ప్రపంచంలోనే మన దేశాన్ని కీర్తి పతాక స్థాయికి తీసుకెళ్లారన్నారు. గ్రామీణ సడక్ యోజన ద్వారా ప్రతి మారుమూల గ్రామానికి బాటలు వేసిన నాయకుడు వాజ్ పేయ్ అని కొనియాడారు. కమ్యూనిస్టులు ,కాంగ్రెస్ నాయకుల సైతం వాజ్పేయి కవితలకు, చమత్కారాలకు ముగ్ధులై వారి ఉపన్యాసం కోసం వేచి చూసేవారని అన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు టి. యాదిష్, మాజీ ఎంపీటీసీ కుండె వెంకటేష్, పాపయ్య గౌడ్, జంగయ్య యాదవ్, అనంతయ్య గౌడ్, యాదయ్య గౌడ్, దేశ్యనాయక్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్ర రెవెన్యూ మంత్రికి మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ వినతి.

పద్మక్రాంతి, ఏప్రిల్ 30, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో/ మిడ్జిల్ :



మహబూబ్ నగర్ జిల్లా కురుమూర్తి వద్ద రాష్ట్ర ఐజేయు నాయకులు మధు గౌడ్, అహ్మద్ పాషా, మహబూబ్నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష అభ్యర్థి బాలకృష్ణలు రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, కొత్త అక్రిడిటేషన్ కార్డులను త్వరగా మంజూరు చేయాలని, మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఈనెల 6న జరిగే ప్రెస్ క్లబ్ ఎన్నికలను ప్రశాంతంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని కోరారు. వినతి పత్రం అందజేయగా మంత్రి సానుకూలత వ్యక్తం చేసారని తెలిపారు. ప్రెస్ క్లబ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా జాగ్రత్తలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయికి ఆదేశాలు ఇచ్చారు.

## 10వ తరగతి ఫలితాల్లో "మేడిపల్లి జెడ్పిహెచ్ఎస్" విద్యార్థుల హవా..

- ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా 10వ తరగతి ఫలితాలు
- 555/600 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా వై.అక్షిత
- విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్

మేడిపల్లి,పద్మక్రాంతి:



స్కూల్ టాపర్ ...వై అక్షిత 555/600

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి ఫలితాల్లో మేడిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలను సాధించారు.వై అక్షిత 555 మార్కులు సాధించి స్కూల్ టాపర్ గా నిలిచింది,డి మాధురి 525,జి వరుణ్ కుమార్ 514,ఎల్ కృష్ణ 512,నవ్య శ్రీ 510 మార్కులు సాధించి మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల సత్తాను మరోసారి చాటి చెప్పారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్య ప్రసాద్ మాట్లాడుతూ 10వ తరగతిలో మొత్తం 84 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 67 మంత్రి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని,80% ఉత్తీర్ణతను మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సాధించి ప్రవేటు పాఠశాలలకు దీటుగా ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందని,ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, విద్యార్థులకు,వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులను అభినందిస్తున్నానని అన్నారు.

RNI No : TELTEL/2022/85167
పద్మక్రాంతి
తెలుగు దినపత్రిక

# జైలర్-2లో రజనీతో బాలయ్య

**కోలీవుడ్‌లో తాజా చర్చ**

జనీకాంత్ జైలర్ సినిమాలో అనేకమంది స్టార్ నటులు తారసపడతారు. మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు ఇందులో కనిపిస్తారు. ఇప్పుడు జైలర్-2 తెరకెక్కుతోంది. ఈ సినిమాలో బాలకృష్ణ కూడా నటించబోతున్నారన్న వార్త బాలయ్య అభిమానుల్లో జోష్ నింపింది. రజనీకాంత్ ,బాలకృష్ణ కలిసి తెరపై సందడి చేయబోతున్నారని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి. నెల్సన్ దిలీప్ కుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'జైలర్2' మూవీ షూటింగ్ ఇటీవలే ప్రారంభమైంది. ఇందులో ఓ కీలక పాత్ర కోసం నందమూరి బాలకృష్ణను చిత్ర బృందం సంప్రదించిందట. అందుకు ఆయన స-ంముఖత వ్యక్తం చేసినట్లు- తమిళ చిత్ర వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, దీనిపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. రజనీ-నెల్సన్ కాంబినేషన్‌లో వచ్చిన యాక్షన్ కామెడీ ఫిల్మ్ 'జైలర్' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. నెల్సన్ టేకింగ్, ఎలివేషన్స్‌కు తోడు రజనీకాంత్ స్టైలిష్ నటన సినిమాకు అదనపు బలాన్ని ఇచ్చింది. ఆ మూవీ కొనసాగింపుగా 'జైలర్2' రూపొందుతోంది. తొలి భాగంలో శివరాజ్‌కుమార్, మోహన్‌లాల్, జాకీష్రాఫ్ వంటి నటీనటులు సినిమాను మలుపుతిప్పే అతిథి పాత్రల్లో మెరిశారు. ఇప్పుడు అలాంటి పాత్రనే బాలకృష్ణ పోషించబోతున్నారని టాక్. జైలర్'లోనూ బాలకృష్ణను తీసుకుందామని తాను అనుకున్నట్లు నెల్సన్ ఓ సందర్భంలో చెప్పారు. అయితే, బాలకృష్ణకు ఉన్న ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆ పాత్రను తీర్చిదిద్దలేకపోవడంతో ముందుకు వెళ్లలేదని అన్నారు. ఇప్పుడు నెల్సన్ ఆ పని పూర్తి చేసినట్లు తెలుస్తోంది.



# రజనీ సార్ ..సలహాలు పాటిస్తున్నా

## విక్టరీ వెంకటేశ్ ఆసక్తికర వ్యాఖ్య

విక్టరీ వెంకటేశ్ ఇప్పుడు ఫుల్ స్వింగ్ లో ఉన్నాడు. మొన్ననే సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మంచి హిట్ కొట్టాడు. దాని తర్వాత త్రివిక్రమ్ తో సినిమా చేస్తారనే ప్రచారం ఉంది. అయితే తాజాగా ఆయన ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. నేను మొదటి నుంచి ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తాను. తమిళ స్టార్ హీరో రజనీకాంత్ కూడా ఇలాగే ఆధ్యాత్మికతను ఎక్కువగా పాటిస్తుంటారు. నేను సినిమాల్లోకి వచ్చిన మొదట్లో రజినీకాంత్ తో ఎక్కువగా మాట్లాడేవాడిని. ఆయన మా నాన్న గారితో కూడా సినిమాలు చేశారు. నేను ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో ఆయన నాకు ఒక మాట చెప్పారు. సినిమా రిలీజ్ టైమ్ లో మన పోస్టర్లు కట్టారా.. కటౌట్లు- పెట్టారా అనేవి ఆలోచించొద్దు. మన ముఖం పోస్టర్లలో సరిగ్గా కనిపిస్తుందా అనేది కూడా పట్టించుకోవద్దు. మంచి సినిమాలు చేయు. అవే నిన్ను జనాల్లోకి తీసుకెళ్తాయని చెప్పారు. అందుకే నేను అప్పటి నుంచి పబ్లిసిటీ- గురించి పెద్దగా పట్టించుకోను. ఈ పోస్టర్లు, కటౌట్ల జోలికి వెళ్లను. కేవలం మంచి సినిమాలు చేయాలని మాత్రమే ఆలోచిస్తుంటాను. అదే నన్ను సక్సెస్ చేసిందని అనుకుంటున్నాను' అంటూ చెప్పుకొచ్చారు వెంకటేశ్. ఆయన చేసిన ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.






# భారీ బడ్జెట్ చిత్రాలతో లాభం లేదు

గతానుభవాలతో అడుగేస్తున్న మోహన్ లాల్ భారీ బడ్జెట్ అండ్ ప్రయోగాత్మక చిత్రాలు చేసి దెబ్బతిన్నాడు మోహన్ లాల్. మాల్కోటై వాలిబన్, దర్శకత్వం వహించిన బర్రోజ్ సినిమాలు బాక్సాఫీస్ దగ్గర ఘోర పరాజయం పాలయ్యాయి. బర్రోజ్ ఒక్కటే వంద కోట్లకు పైగా నష్టాన్ని తెచ్చిపెట్టింది. రూ. 150 కోట్ల పెట్టి బొమ్మ తీస్తే రూ. 20 కోట్లను కూడా రాబట్టుకోలేకపోయింది. ఈ రెండు ఫ్లాపులతో కాస్తంత తడబడిన మాలీవుడ్ స్టార్ హీరోను మళ్లీ ట్రాక్ ఎక్కించింది లూసిఫర్ 2 ఎంపు-రన్.మార్చి 27న రిలీజైన ఎంపురన్ ఓవరాల్‌గా రూ. 260 కోట్లకు పైగా కలెక్ట్ చేసి మాలీవుడ్ చరిత్రలోనే హయ్యెస్ట్ గ్రాసర్ గా సరికొత్త రికార్డును సృష్టించింది. ఇప్పుడు లేటెస్ట్‌గా నెల రోజుల గ్యాప్‌లోనే వచ్చిన తుడరుమ్ కూడా హిట్ కొట్టేసింది. 15 ఏళ్ల తర్వాత లాలట్టన్‌తో జోడీ కట్టింది సీనియర్ బ్యూటీ- శోభన. దృశ్యం తరహాలోనే ఇది కూడా ఫ్యామిలీ అండ్ రివేంజ్ డ్రామాగా తీసుకువచ్చాడు డైరెక్టర్ తరుణ్ మూర్తి. ఏప్రిల్ 25న రిలీజైన తుడరుమ్ దూ-సుకెళుతోంది. ఇప్పుడు వంద కోట్ల క్లబ్‌లోకి జాయిన్ అవుతోంది. ఎంపురన్, తుడరుమ్ హిట్లతో మాల్కో-టై వాలిబన్, బర్రోజ్ లెక్కలు సరిచేసినట్లయ్యింది మోహన్ లాల్. ప్రయోగాల కంటే సింపుల్ ఫ్యామిలీ మ్యాన్ గెటప్‌లోనే కోట్లు కొల్లగొడుతున్నాడు. అందులోనూ తక్కువ బడ్జెట్ చిత్రాలే కాసుల వర్షం కురిపిస్తున్నాయి. లూసిఫర్ 2 సుమారు రూ. 150 కోట్లు ఖర్చుపెట్టగా తెచ్చింది రూ. 260 కోట్లే. కానీ తుడరుమ్ పై రూ.30 కోట్లలోపే బడ్జెట్ కేటాయించగా రూ. 100 క్లబ్‌లోకి చేరింది. ఈ లెక్కన చూస్తే తుడరుమ్ మెరుగైన లాభాల్ని చూసింది. ఇక తెలుగులో కూడా బ్రేక్ ఇవెన్ అయింది.



# నిర్మాతగా వైవిధ్యమైన కథలు ఎంచుకుంటా

శుభం సినిమాతో నిర్మాతగా మారిన సమంత నటిగా వైవిధ్యమైన పాత్రలతో అలరించిన సమంత నిర్మాతగానూ తొలి అడుగు వేసేందుకు సిద్ధమైంది. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన తొలి సినిమా 'శుభం' మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఒకే రకమైన చిత్రాలకు పరిమితం కావాలని నేను అనుకోవడం లేదు. ఎన్నో కథలు వినడానికి సిద్ధంగా ఉన్నాను. ఒక మహిళగా నాకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో అలాంటి వాటిని నిర్మించాలని భావిస్తున్నా. రొటీ-న్‌కు భిన్నమైన కథలను రూపొందిస్తానని తెలిపారు. 'శుభం' సినిమా కచ్చితంగా ప్రేక్షకుల ఆదరణ సొంతం చేసుకుంటుందని నమ్మకం ఉందన్నారు. సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల 'శుభం'ని తెరకెక్కించారు. హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. వినోదం నిండిన హారర్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు ట్రైలర్ ఆధారంగా అర్థమవుతోంది. ఓ ఊర్లోని మహిళలంతా ఒక సీరియల్ చూస్తూ దెయ్యం పట్టినట్లు-గా ప్రవర్తించడం.. వాళ్ల బారి నుంచి ప్రాణాలు కాపాడుకునేందుకు ఆ ఊర్లోని మగవాళ్లంతా అష్టకష్టాలు పడటం.. ఆఖర్లో సమంత మాతాజీగా ప్రత్యేక పాత్రలో కనిపించడం -ట్రైలర్‌లో ఆకర్షణగా నిలిచాయి. అయితే నటిగా కంటే నిర్మాతగానే ఎక్కువ విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. రిస్క్ తీసుకుంటేనే జీవితంలో ముందుకు సాగుతామన్నారు. రిస్క్ తీసుకోకుండా అభివృద్ధిని ఆశించలేం. నాకు సవాళ్లను ఎదుర్కోవడం ఇష్టం. ఎన్నోసార్లు రిస్క్ తీసుకున్నాను. 15 సంవత్సరాల నా కెరీర్‌లో కథల గురించి తెలుసుకున్నాను. ఆ అనుభవంతోనే నిర్మాతగా మారాను. నాకు మంచి టీమ్ దొరికింది. సినిమాలో భాగమైనప్పుడు నటిగా కంటే నిర్మాతగా ఎక్కువ బాధ్యతలు ఉంటాయని అర్థమైంది. ఎన్నో విషయాలను పరిశీలించాలి. నేను ఈ సినిమా షూటింగ్ సమయంలో ప్రొడ్యూసర్‌గా ఎన్నో విషయాల గురించి సమగ్రంగా తెలుసుకున్నాను. ఇంకా తెలుసు కోవాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని భావిస్తున్నట్లు చెప్పారు.




# నాని హిట్ మూవీకి టికెట్ల రేట్లు పెంపు

నేచురల్ స్టార్ నాని నటించిన హిట్-3 మే1 న గురువారం రిలీజ్ కాబోతోంది. శైలేష్ కొలను డైరెక్షన్ లో వస్తున్న మూడో సినిమా. ఇప్పటికే వచ్చిన రెండు పార్టులు మంచి హిట్ అయ్యాయి. అందుకే మూడో పార్టు మీద అంచనాలు పెరుగుతున్నాయి. పైగా ఎన్నడూ లేనంతగా ఇందులో వైలెంటిక్ పాత్రలో నటిస్తున్నాడు నాని. ఇప్పటికే వచ్చిన టీజర్, ట్రైలర్ అంచనాలను పెంచేశాయి. దీంతో మూవీ కోసం ఫ్యాన్స్ ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఈ మూవీ టికెట్ల రేట్లు పెంచిన తర్వాతనే అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేయాలని మూవీ టీమ్ ప్లాన్ చేస్తోంది. తాజాగా ఏపీ ప్రభుత్వం మూవీ టీమ్ కు గుడ్ న్యూస్ చెప్పింది. టికెట్ల రేట్లను పెంచుతూ జీవో విడుదల చేసింది. సింగిల్ స్క్రీన్లలో రూ.50, మల్టీప్లెక్స్ లలో రూ.75 వరకు పెంచుకునేందుకు పర్మిషన్ ఇచ్చింది. జీఎస్టీతో కలిపి ఈ ధరలను పెంచింది. మూవీ విడుదలైన తేదీ నుంచి వారం వరకు ఈ ధరలు ఉంటాయి. ఆ తర్వాత మామూలు ధరలకే టికెట్లు- అందుబాటు-లో ఉంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. వాస్తవానికి జీవో నిన్ననే వస్తుందని అంతా అనుకున్నారు. కానీ అనుకోని కారణాలతో ఆలస్యం అయింది. ఇప్పుడు జీవో రావడంతో మూవీ అడ్వాన్స్ బుక్ మై షోలో ఓపెన్ అయ్యాయి. ఇందులో శ్రీనిధి శెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో దీన్ని తెరకెక్కించారు. ఇటు తెలంగాణలో మాత్రం టికెట్ల రేట్లు పెంచట్లేదు.

# ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం చూస్తున్న నివేదా



కథలో తన ప్రాధాన్యత ఉంటేనే సినిమా చేస్తోంది మలయాళ కుట్టీ నివేదా థామస్. తెలుగులో చేసినవీ తక్కువ సినిమాలే అయినా గుర్తుంచిపోయే రోల్స్ చేసింది. నాని జెంటిల్ మెన్‌తో కెరీర్ స్టార్ట్ చేసిన నివేదా నిన్నుకోరి, జై లవకుశతో హ్యాట్రిక్ హిట్ అందుకుని టాక్ ఆఫ్ ది టాలీవుడ్ అయ్యింది. గ్లామర్ పాత్రలకు నో చెబుతూ కథ నచ్చితేనే ప్రాజెక్ట్ యాక్సెప్ట్ చేస్తూ యునిక్ ఐడెంటిటీ-ని సొంతం చేసుకుంది. పవన్ కళ్యాణ్, జూనియర్ ఎన్టీఆర్, నాని లాంటి స్టార్లతో జోడీ కట్టింది నివేదా థామస్. కానీ శాకినీ డాకిని తర్వాత ఆచితూచి సినిమాలు చేస్తోంది. లాస్ట్ ఇయర్ు 35 చిన్న కథ కాదు అంటూ ఓ సగటు మహిళ పాత్రలో మెస్మరైజ్ చేసేసిందీ బ్యూటీ. ఇద్దరు పిల్లలు తల్లిగా డీ గ్లామర్ పాత్రల్లో మెరిసింది. ఈ సినిమా వచ్చి దాదాపు 8 నెలలు కావొస్తున్నా కొత్త మూవీ ఎనౌన్స్ చేయలేదు. అయితే విజయ్ సేతుపతితో టాలీవుడ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ ఓ మూవీని ఎ÷-లాన్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో హీరోయిన్ క్యారెక్టర్ కోసంఈ కేరళ కుట్టీ-ని తీసుకున్నారని వార్తలు వచ్చాయి. కానీ అదేం లేదని పూరి టీ-ం క్లారిటీ- ఇచ్చింది. సో ప్రస్తుతం నివేదా చేతిలో సినిమాలేవీ లేవనే చెప్పాలి. ఒకప్పుడు స్టార్ హీరోలతో సినిమాలు చేసి ఇప్పుడు ఒక్క సినిమా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉం-టె- 35 సినిమా కోసం బరువు పెరిగిన నివేదా ప్రస్తుతం బరువు తగ్గే పనిలో ఉంది అందుకే సినిమాలు చేయట్లేదు అనే టాక్ కూడా వినిపిస్తోంది.

Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State. Editor Ganji Venkatesh
RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.